RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 184, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం -14 - అక్టోబర్ - 2025 , వెల రూ.5/-

## రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' వ్యాఖ్యలు... సిట్ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం



రాహుల్ 'ఓటు చోరీ' ఆరోపణలపై సిట్ విచారణకు నో

సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

రాజకీయ వివాదాలకు కోర్టులు వేదిక కాదని స్పష్టీకరణ

## భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి



### మమతా బెనర్జీ డిమాండ్

బెంగాల్ వరదలకు భూటాన్ నుంచి వచ్చిన నీరే కారణమన్న మమత

కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదని ఆరోపణ

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు.. కరూర్ కేసు సీబీఐకి అప్పగింత



ఢిల్లీ: కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది . నిస్పందేహంగా.. న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు అని ఈ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది.



## కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- తానేమిటో అందరికీ తెలుసన్న మంత్రి
- తనపై ఫిర్యాదు చేయడానికి అసలు ఏముందని ప్రశ్న
- సహచర మంత్రులు ఫిర్యాదు చేశారనంటే నమ్మబుద్ధి కావడం లేదని వ్యాఖ్య

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్... నేడు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు రంగం సిద్ధం

సుమారు రూ.87,250 కోట్లతో భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం

ఢిల్లీలో నేడు ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య అవగాహన ఒప్పందం

విశాఖను ఏఐ సిటీగా మార్చడమే ప్రధాన లక్ష్యం

లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పన

సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం



అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.87,250 కోట్లు) భారీ పెట్టుబడితో 'గూగుల్ ఏఐహబ్' ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష

# సంక్షేమ హాస్టళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక సూచనలు

- ★ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం
- ★ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశం



హైదరాబాద్, : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) నుంచి 60 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. హాస్టళ్లకు కేటాయించిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. "విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలి. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి. దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలి. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలి. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలి. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలి.." అని ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో పోరు ప్రారంభమైంది... నిజం, ధర్మం మన వైపు ఉంది: కేటీఆర్

కాంగ్రెస్ గురించి తెలిసే గత ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఆ పార్టీని గెలిపించలేదన్న కేటీఆర్

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని వ్యాఖ్య

అజారుద్దీన్‌కు ఇచ్చిన ఎమ్మెల్సీ కోర్టులో నిలబడదన్న కేటీఆర్





## తెలంగాణలో మంత్రుల వివాదంపై మహేశ్ కుమార్ గౌడ్ ఏమన్నారంటే?

మంత్రుల మధ్య వివాదాలు చాలా చిన్న అంశమన్న టీపీసీసీ

## తేజస్విపై పోటీపై సస్పెన్స్.. తన పేరు లేకుండానే రెండో జాబితా విడుదల చేసిన పీకే



జన్ సురాజ్ పార్టీ రెండో విడతలో 65 మంది అభ్యర్థుల జాబితా విడుదల

రెండు జాబితాల్లో కలిపి మొత్తం 116 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

తేజస్వి యాదవ్‌పై పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన ప్రశాంత్ కిశోర్

ఢిల్లీ: రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) బీహార్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన ఆయన, తన జన్ సురాజ్ పార్టీ తరఫున విడుదల చేసిన రెండో జాబితాలో కూడా తన పేరును చేర్చలేదు. ఇది రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు తావిస్తోంది.

## మీ సేవ ద్వారా కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు: మంత్రి శ్రీధర్ బాబు



### నాలుగు లక్షల మందికి లాభం

హైదరాబాద్: తెలంగాణలో కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ విధానాన్ని 'మీ సేవ' కేంద్రాల ద్వారా విజయవంతంగా అమలు చేసినట్లు సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం వెల్లడించారు.

# ఆ రైతులు చేసిన త్యాగం ప్రపంచంలోనే చరిత్రాత్మకం

- ★ రాజధాని అమరావతిలో సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ★ గత ఐదేళ్లలో రైతులు పడిన కష్టాలు, అవమానాలు చూశానన్న సీఎం
- ★ హైదరాబాద్ తరహాలో అమరావతిని స్వయం సమృద్ధి నగరంగా తీర్చిదిద్దుతామని హామీ
- ★ రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, అందుకు ప్రభుత్వం సహకరిస్తుందని పిలుపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నూతన అధ్యాయం ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు సోమవారం రాజధాని ప్రాంతంలో నిర్మించిన సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) కార్యాలయ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ భవనం ప్రారంభం కేవలం ఆరంభం మాత్రమేనని, అమరావతి అభివృద్ధి ప్రస్థానం ఇప్పుడే మొదలైందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేనని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

గత ఐదేళ్ల కష్టాలను గుర్తుచేసుకున్న సీఎం

గత ఐదేళ్లలో రాజధాని రైతులు, ముఖ్యంగా మహిళలు పడిన కష్టాలను, అవమానాలను తాను కళ్లారా చూశానని చంద్రబాబు అన్నారు. రాజధానిని ఎడారిగా, స్మశానంగా అభివర్ణించి అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్న సమయంలో, తాను కూడా 'జోలె పట్టి' వారికి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ ఉద్యమ ఫలితమే మళ్లీ ఇక్కడ సమావేశం

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌కు సురుకు తగలాలి : హరీశ్‌రావు



### ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని..

హైదరాబాద్: అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు

## విశాఖ సీఐఐ సదస్సు : జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. పలు దేశాల్లో పర్యటించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు, కీలక నేతలకు ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపుతూ సదస్సు విజయానికి మార్గం సుగమం చేస్తున్నారు.

## రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' వ్యాఖ్యలు... సిట్ విచారణ పెటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఇది రాజకీయ స్వభావం ఉన్న అంశమని, దీని కోసం న్యాయస్థానాలను వేదికగా చేసుకోకూడదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) కొట్టివేసింది. ఇటీవల రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'లో మాట్లాడుతూ బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఓటు చోరీ - గద్దీ ఛోడ్' అనే నినాదంతో, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ, ఈసీ కలిసి ఓట్లు దొంగిలించాయని, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో కూడా ఇదే పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. "కొందరు పారిశ్రామికవేత్తల కోసం ప్రజల ఓటు హక్కును దొంగిలించాలని చూస్తున్నారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా చోరీకి గురికానివ్వం చూస్తాం" అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ చేసిన ఈ ఆరోపణలపై సిట్ విచారణ జరపాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాను ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. "ఇలాంటి రాజకీయ అంశాల కోసం కోర్టులను వేదికగా మార్చవద్దు. మీకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, ఎన్నికల సంఘం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించండి" అని పిటిషనర్‌కు స్పష్టంగా సూచించింది. కాగా, రాహుల్ చేసిన ఆరోపణలను బీజేపీ నేతలు, ఎన్నికల సంఘం అధికారులు అప్పుడే తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే.

## భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి
### - మమతా బెనర్జీ డిమాండ్

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌ను అతలాకుతలం చేసిన వరదల విషయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పొరుగు దేశమైన భూటాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. భూటాన్ నుంచి అకస్మాత్తుగా వెల్లువెత్తిన నీటి ప్రవాహం వల్లే తమ రాష్ట్రంలో తీవ్ర నష్టం వాటిల్లిందని, దీనికి ఆ దేశమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్పాయిగుడి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, సహాయక చర్యలను సమీక్షించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. వరద బాధితులకు అవసరమైన అన్ని సహాయక, పునరావాస కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా చూసుకుంటోందని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని ఆమె ఆరోపించారు. భారత్, భూటాన్ మధ్య ఒక ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్‌ను కూడా భాగస్వామిని చేయాలని తాము చాలా కాలంగా కోరుతున్నామని గుర్తుచేశారు. తమ ఒత్తిడి ఫలితంగానే ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశానికి పిలుపునిచ్చిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని తెలిపారు. ఇటీవల డార్జిలింగ్, జల్పాయిగుడి జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు 32 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పొరుగున ఉన్న నేపాల్, భూటాన్‌లలోనూ భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు.. కరూర్ కేసు సీబీఐకి అప్పగింత

మొదటి పేజీ తరువాయి

న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు అని ఈ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ టీవీకే పార్టీ వేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు.. సీబీఐ విచారణకు ఆదేశించింది. అయితే ఈ విచారణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఇద్దరు ఐపీఎస్‌లు ఈ కమిటీలో ఉంటారని చెప్పింది. ఈ కమిటీకి సీబీఐ ఎప్పటికప్పుడు దర్యాప్తు నివేదికను అందించాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. ఈ ఘటనపై తమిళనాడు ప్రభుత్వం తొలుత రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్‌తో దర్యాప్తునకు ఆదేశించింది. ఈ కమిటీ మూడు నెలల్లో నివేదికను సమర్పించనుంది. అయితే ఈ కేసులో కుట్ర కోణం ఉందంటూ టీవీకే మొదటి నుంచి వాదిస్తోంది. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా ఊరట దక్కలేదు. దీంతో సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం సీబీఐ విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదే సమయంలో.. మద్రాస్ హైకోర్టును సుప్రీం కోర్టు మందలించింది. తమిళనాడులో రాజకీయ పార్టీల ర్యాలీలు, సభల కోసం ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించాలనే అభ్యర్థనతో టీవీకే పిటిషన్ వేస్తే.. మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్(సింగిల్ బెంచ్) ఆ పార్టీ, ఆ పార్టీ అధినేత విజయ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిని సుప్రీం కోర్టు ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. అంతేకాదు.. విచారణ జరపకుండానే ఐజీ అధికారి అస్రా గార్గ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం కూడా పిటిషన్ పరిధిని మించి వెళ్లడమేనని, పైగా డివిజనల్ బెంచ్‌లో ఉండగా సింగిల్ బెంచ్ అలాంటి ఆదేశాలు ఎలా ఇవ్వగలిగింది? అని అభ్యంతరాలను సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యక్తం చేసింది.

## కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖతో విభేదాలపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. మేడారం జాతర కాంట్రాక్టు పనులను పొంగులేటి తన సొంత కంపెనీకి ఇప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కొండా దంపతులు ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పొంగులేటి స్పందిస్తూ వివరణ ఇచ్చారు. తన గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. తనకు రూ. 70 కోట్ల కాంట్రాక్టు పనులు ఓ లెక్క కాదని వ్యాఖ్యానించారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయడానికి అసలు విషయమేముందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఇద్దరూ సమ్మక్క సారలమ్మ వనదేవతల్లాంటి వారని ప్రశంసించారు. మేడారం అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటామని అన్నారు. ఎంత ఖర్చైనా మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్... నేడు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఒకటిగా నిలవబోతున్న ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరగనుంది. ఈ ఒప్పందంతో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు నగరంగా రూపాంతరం చెందనుంది. ఢిల్లీలోని మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత ఆవిష్కరణలలో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గత ఏడాది అక్టోబర్ 31న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలలో ఏపీలో ప్రపంచస్థాయి ఏఐ ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారు. ఆ తర్వాత పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫలించి, ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చింది. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌ను గూగుల్ నిర్మించనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట ఏర్పాటు చేసి విశాఖను దేశ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. 2028-2032 మధ్య కాలంలో ఏటా సగటున రూ.10,518 కోట్లను రాష్ట్ర జీఎస్‌డీపీకి చేర్చనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. అంతేకాకుండా, గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుంది. మొత్తం ఐదేళ్లలో దాదాపు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు సింగిల్ విండో క్లియరెన్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ చారిత్రాత్మక పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు మార్గం సుగమం అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో పోరు ప్రారంభమైంది... నిజం, ధర్మం మన వైపు ఉంది: కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం, ధర్మం కూడా బీఆర్ఎస్ పక్షానే ఉన్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ రెడ్డి గురించి హైదరాబాద్ నగర ప్రజలకు బాగా తెలుసని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని అన్నారు. అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు సైతం ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కానీ, ఒక్క ముస్లిం ఎమ్మెల్సీ కానీ లేరని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేశారని, ఈసారి కూడా ఆయన టిక్కెట్ ఆశిస్తారని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయనను తప్పించేందుకు కేవలం కాగితంపై 'ఎమ్మెల్సీ' అని రాసి మోసం చేశారని విమర్శించారు. అజారుద్దీన్‌కు ఇచ్చే ఎమ్మెల్సీ నిలబడదని రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఆయన తెలిపారు. షేక్‌పేటలో కబరస్థాన్‌కు ఇచ్చిన స్థలం కూడా ఆర్మీకి చెందినదని, అది కూడా కోర్టులో నిలబడదని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పారని, అది కూడా కోర్టులో నిలబడలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసినా ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను, మైనార్టీలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు గట్టిగా బుద్ధి చెబితే, ఢిల్లీలోని అధిష్ఠానం సైతం ఉలిక్కిపడుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు మోసపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొందని అన్నారు. దుర్గాదేవిలాగా, కాళికాదేవిలాగా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని ఇప్పుడు ప్రతి మహిళ అంటోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించిందని ఆయన ఆరోపించారు. ఒక ఇంట్లో అయితే ఏకంగా 43 దొంగ ఓట్లు నమోదు చేయించారని అన్నారు. కాంగ్రెస్ ఒక్కో వర్గానికి చాలా బాకీ పడిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పెంపు, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి ఇలా అన్నీ కాంగ్రెస్ బాకీలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

## తెలంగాణలో మంత్రుల వివాదంపై మహేశ్ కుమార్ గౌడ్ ఏమన్నారంటే?

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య తలెత్తిన వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఇది చాలా చిన్న అంశమని, తమ కుటుంబ సమస్య అని, దీనిని తామే పరిష్కరించుకుంటామని ఆయన అన్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన పరామర్శించారు. ఇటీవల ఖర్గేకు పేస్‌మేకర్ అమర్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఖర్గేను కలిశారు. అనంతరం మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సమాచార లోపం వల్లే మంత్రుల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడం సహా ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలను ఖర్గేకు వివరించినట్లు మీడియాకు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని స్పష్టం చేశారు.

## తేజస్విపై పోటీపై సస్పెన్స్.. తన పేరు లేకుండానే రెండో జాబితా విడుదల చేసిన పీకే

మొదటి పేజీ తరువాయి

ఇది రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు తావిస్తోంది. జన్ సురాజ్ పార్టీ ఈరోజు 65 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో 20 రిజర్వ్ స్థానాలకు (19 ఎస్సీ, 1 ఎస్టీ), 45 జనరల్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని వర్గాలకు అవకాశం కల్పించినట్లు పార్టీ వెల్లడించింది. ఈ జాబితాలో అత్యంత వెనుకబడిన తరగతుల నుంచి 14 మంది, ఇతర వెనుకబడిన తరగతుల నుంచి 10 మంది, రిజర్వ్ వర్గాల నుంచి 11 మంది, మైనారిటీల నుంచి 14 మందికి చోటు కల్పించారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న హర్నాట్ స్థానం నుంచి కమలేశ్ పాశ్వాన్ అనే ఎస్సీ అభ్యర్థిని బరిలోకి దింపడం గమనార్హం. ఈ సందర్భంగా పీకే మాట్లాడుతూ.. రెండో జాబితాతో కలిపి ఇప్పటివరకు మొత్తం 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. "తొలి జాబితాలో 51 మందిని, ఇప్పుడు 65 మందిని ప్రకటించాం. మిగిలిన స్థానాలకు త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థుల్లో 31 మంది అత్యంత బలహీన వర్గాలకు, 21 మంది ఓబీసీలకు, 21 మంది ముస్లింలకు చెందిన వారని ఆయన వివరించారు. అక్టోబర్ 9న విడుదల చేసిన 51 మందితో కూడిన తొలి జాబితాలోనే జన్ సురాజ్ పార్టీ పలువురు ప్రముఖులకు చోటు కల్పించింది. మాజీ కేంద్ర మంత్రి ఆర్.సి.పి. సింగ్ కుమార్తె లతా సింగ్, ప్రముఖ సోషలిస్ట్ నేత కర్పూరి ఠాకూర్ మనవరాలు జాగృతి ఠాకూర్, భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే, ప్రముఖ గణిత శాస్త్రవేత్త కె.సి. సిన్హా వంటి వారు మొదటి జాబితాలో ఉన్నారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈసారి ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములతో పాటు ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ మధ్య త్రిముఖ పోరుగా మారే అవకాశం కనిపిస్తోంది.

## సంక్షేమ హాస్టళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలి..” అని ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు, సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, నిర్మాణ ఖర్చులు, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు గారు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ గారిని ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ గారు హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆ రైతులు చేసిన త్యాగం ప్రపంచంలోనే చరిత్రాత్మకం

మొదటి పేజీ తరువాయి

ఆ ఉద్యమ ఫలితమే మళ్లీ ఇక్కడ సమావేశం కావడానికి కారణమని అన్నారు. “మీ కష్టాలు, మీ త్యాగాలు నేను చూశాను. ఆ త్యాగాల ఫలితాలను మీరు మళ్లీ అనుభవించడానికి నేను అన్ని విధాలా సహకరిస్తాను” అని రైతులకు భరోసా ఇచ్చారు.

హైదరాబాద్ మోడల్‌తో అమరావతి నిర్మాణం

హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కూడా తన విజన్‌ను చాలామంది ఎగతాళి చేశారని, కానీ అదే నగరం నేడు తెలంగాణకు 70% ఆదాయాన్ని అందిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. “హైటెక్ సిటీ వద్ద ఎకరం లక్ష రూపాయలు పలికిన భూమి, ఈరోజు రాయదుర్గంలో రూ. 177 కోట్లకు చేరింది. అదే అనుభవంతో, ప్రభుత్వ ధనం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా, ఇక్కడి భూముల విలువను పెంచి, సెల్ఫ్-మానిటైజేషన్ పద్ధతిలో అమరావతిని నిర్మిస్తాం” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ల్యాండ్ పూలింగ్ విజయవంతమైన ఏకైక చరిత్ర అమరావతి అని కొనియాడారు.

ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

అమరావతికి ఉన్న భౌగోళిక అనుకూలతలను చంద్రబాబు వివరించారు. ఒకవైపు కృష్ణా నది (బ్లూ), మరోవైపు పచ్చని భూములు (గ్రీన్), ఆధునిక గ్రీన్ టెక్నాలజీ కలయికతో అమరావతి ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. వరద నీరు, మురుగు నీరు, కేబుల్స్ వంటి అన్నింటికీ ప్రత్యేకంగా ‘సర్వీస్ డక్టులు’ ఏర్పాటు చేస్తున్నామని, ఇలాంటి అత్యాధునిక మౌలిక వసతులు దేశంలో ఏ నగరానికీ లేవని పేర్కొన్నారు. రైతులు కేవలం రైతులుగానే మిగిలిపోకుండా, పారిశ్రామికవేత్తలుగా (ఆంట్రప్రెన్యూర్లుగా) ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక సాధారణ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన స్ఫూర్తిని ఉదాహరణగా చూపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ‘డబుల్ ఇంజన్ సర్కార్’ ఉందని, ప్రధాని మోదీ 2047 నాటి వికసిత భారత్ లక్ష్యానికి ఏపీ ఇంజన్‌గా మారుతుందని అన్నారు. ఈ భవనం ప్రారంభంతో రాజధాని నిర్మాణ యాత్ర పునఃప్రారంభమైందని, త్వరలోనే రైతులతో మరోసారి సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ఇతర ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## మీ సేవ ద్వారా కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు: మంత్రి శ్రీధర్ బాబు



మొదటి పేజీ తరువాయి

విజయవంతంగా అమలు చేసినట్లు సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం వెల్లడించారు. ఈ కొత్త విధానంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది పౌరులు లాభపడనున్నారని ఆయన తెలిపారు. “రాష్ట్రంలోని అన్ని మీ సేవ కేంద్రాలను కొత్తగా ఉపవర్గీకరించిన షెడ్యూల్ కుల గ్రూపులతో అప్‌డేట్ చేశాం. ఇకపై పౌరులు తమ వర్గానికి సరిపడే ధ్రువపత్రాలను సులభంగా పొందగలరు,” అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ చట్టం నంబర్ 15-2025 మరియు జీ.ఓ.ఎంఎస్. నంబర్ 9 (షెడ్యూల్ కులాల శాఖ, తేదీ 14-04-2025) ప్రకారం ఈ వర్గీకరణ వ్యవస్థను మీ సేవలో అమలు చేసినట్లు ఆయన తెలిపారు. “రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయడంలో ఈ చర్య కీలకమైన ముందడుగు,” అని ఆయన అన్నారు. ఈ మార్పులతో ప్రతి సంవత్సరం మీ సేవ ద్వారా షెడ్యూల్ కుల ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసే నాలుగు లక్షల మంది పౌరులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి వెల్లడించారు. అంతేకాకుండా, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ కుల ధ్రువపత్రాల పునర్ముద్రణ (రీఇష్యూ) సదుపాయాన్ని కూడా ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. “పునర్ముద్రిత ధ్రువపత్రంలో ఆమోదించిన అధికారి, పునర్ముద్రణ తేదీ వివరాలు స్పష్టంగా ఉంటాయి. ఇది ప్రజలకు మరింత సౌలభ్యం కలిగించే డిజిటల్ చర్య,” అని ఆయన వివరించారు. ప్రజా సేవల డిజిటల్ రూపాంతరంపై దృష్టి సారిస్తూ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, “మీ సేవను ప్రతి పౌరుడికి వేగవంతమైన, న్యాయమైన, ఖచ్చితమైన సేవలు అందించే వేదికగా మేము తీర్చిదిద్దుతున్నాం. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వం సమానత్వం, సాంకేతిక సాధికారత పట్ల చూపిస్తున్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి,” అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీ సేవ కేంద్రాలు మరియు అధికారిక మీ సేవ వెబ్‌సైట్ ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

## విశాఖ సీఐఐ సదస్సు
### జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి



పలు దేశాల్లో పర్యటించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు, కీలక నేతలకు ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపుతూ సదస్సు విజయానికి మార్గం సుగమం చేస్తున్నారు. ఈ సదస్సు సన్నాహకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అమరావతి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరగనున్న ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావాలని, సరికొత్త ఆలోచనలకు ఇది వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీంతో పాటు వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల సీఈవోలను కూడా సదస్సుకు పిలవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ‘టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్’ అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సులో మొత్తం 13 సెషన్లు నిర్వహించనున్నారు. ఇందులో రక్షణ, ఏరోస్పేస్, హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి. జీ20 దేశాలతో పాటు యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యం నుంచి దాదాపు 40 దేశాల ప్రతినిధులు, 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మందికి పైగా దేశ, విదేశీ సీఈవోలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ఈ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో కూడా విశాఖలోనే సీఐఐ సదస్సులు జరిగాయి. ఇప్పుడు నాలుగోసారి కూడా విశాఖే ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌కు సురుకు తగలాలి : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు.

రెండేళ్లలో అవినీతి రాష్ట్రంగా చేసిండు..

రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్ల జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్



గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు.

సునీతమ్మ గెలుపు.. తెలంగాణ ప్రజల గెలుపు..

జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా బాధితుల గెలుపు, మహాలక్ష్మి రాని అక్కా చెల్లెల్ల గెలుపు, పింఛన్లు రాని అవ్వాతాతల గెలుపు, నిరుద్యోగుల గెలుపు అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓడినా ఆయన ముఖ్యమంత్రి పదవి పోదు, ప్రభుత్వం పోదని.. కానీ రేవంత్ రెడ్డికి అర్థం కావాలె అన్నారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. ‘హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే’ అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు.

తులం బంగారం అన్నడు..

షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు. పిలుస్తే పది నిమిషాల్లో మీకు అండగా వస్తామని.. ఎవరూ భయపడవద్దు.. మీ ముందు నిమిషాల్లో ఉంటామన్నారు. సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# "పేదల బియ్యం" దొంగిలింపుకు పాల్పడుతున్న రేషన్ మాఫియా

## అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నేతల అండతో రాజ్యం మేలుతున్న అక్రమ రేషన్ మాఫియా




ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం (పీడీఎస్) పక్కదారి పడుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి కృష్ణ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏళ్ల తరబడి ఈ పీడీఎస్ బియ్యంను రీసైక్లింగ్ చేసే తంతు కొనసాగుతుంది. ప్రస్తుతం కూడా ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్, కొణిజర్ల, చింతకాని, వైరా, బొనకల్లు, మధిర, తల్లాడ, ఎర్రుపాలెం, తిరువూరు, వినుకొండ, పిడుగురాళ్ల, గురజాల, మాచవరం, దాచేపల్లి, సత్తెనపల్లి, మాచర్ల, మంగళగిరి, విజయవాడ, పామర్రు, పెనమలూరు, ఉయ్యూరు, కంకిపాడు, గన్నవరం, నందిగామ, ఇబ్రహీంపట్నం, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట తదితర మండలాల్లోని ఆయా రైస్ మిల్లులకు, ప్రైవేట్ గోదాములకు అక్రమ రేషన్ బియ్యం చేర్చి పిడిఎస్ రైస్ పెద్ద ఎత్తున బయట మార్కెట్లో అమ్ముకున్నట్లు తెలిసింది. ఇదంతా "లింగాల" కు చెందిన ఓ స్వామి కన్ను సన్నలలో మాఫియా డాన్ లు గా ఏర్పడి దందా జోరుగా నడిపిస్తారు. ఈ జిల్లాలో ప్రతి గ్రామంలో ఒక రేషన్ బియ్యం వ్యాపారం చేసే వ్యక్తులు నరసింహుడు అడుగు జాడలలో దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇటీవల రేషన్ బియ్యం వ్యాపారం పై వార్తలు వ్రాస్తే మీ పేరు చెప్పి మా గ్రామంలో ఉన్న బొడ్డు రాయి సెంటర్ లో నేను, నా భార్య, పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డం జరుగుతుంది అని బెదిరించి మరీ తమకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ నేతలు అండ దండ ఉంది అని, మాకు లింగాల కు చెందిన నరసింహారావు అండ దండ ఉంది అని బహిరంగంగా చెప్పడం కొసమెరుపు. ఈ రేషన్ బియ్యం వ్యాపారం చేసే డాన్ లు నెల నెలా రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయ్, జర్నలిస్టులకు ఓపెన్ గా మామూళు ఇస్తున్నట్లు సమాచారం. ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం పెద్ద మునగాల కు చెందిన రేషన్ బియ్యం వ్యాపారం చేసే డాన్ లు ఇరువురు కలిసి ఈ వ్యాపారం చేసి పెద్ద మొత్తంలో ఆస్తులు, అంతస్తులు కూడా బెట్టి వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల అనేక మంది రాజకీయ, పలు శాఖల అధికారులను బెదిరింపులకు పాల్పడటం షరా మామూలే అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వీరుపై వార్త రాస్తే మీకు నెల నెలా మా ముళ్ళు ఇస్తున్నాం కదా మా పై వార్తలు వ్రాస్తే మీ పై పరువు నష్టం దావా వేస్తానని బెదిరింపులకు పాల్పడటం జరిగింది. ఇది ఇలా ఉండగా పెదల బియ్యం తో అక్రమ మార్గంలో వ్యాపారం చేస్తున్న నర హంతకులకు సపోర్ట్ గా ఉన్న వారిపై, వారిని ప్రోత్సహిస్తూ ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. మరోవైపు వీరు అంతా సంవత్సరాల తరబడి వ్యాపారంలోకి అడుగు బెట్టిన నాటి నుంచి నేటి వరకు వారి ఆస్తులు, అంతస్తులు ఎంత సంపాదించారనే అంశంపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా వాసులు కోరుతున్నారు. రేషన్ బియ్యం వ్యాపారం చేసే డాన్ లు, వారి మనుషులు సైతం భౌతిక దాడులు కాకుండా, వార్తలు వ్రాస్తే ఆయా శాఖల అధికారులతో కుమ్మక్కై అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.




## పోలీస్ శిక్షణ సెంటర్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

### శిక్షణార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని ఆదేశాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రమును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్., పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ



రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు,వసతులు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.పోలీస్ శిక్షణ సెంటర్ అనేది భవిష్యత్ పోలీస్ అధికారుల పాత్రను తీర్చిదిద్దే కేంద్రం.ఇక్కడ శిక్షణ పొందేవారికి శారీరక,మానసిక



అభివృద్ధి జరిగేలా వాతావరణం ఉండాలి.తగిన వసతులు,శిక్షణా పరికరాలు,శిక్షకులు అందుబాటులో ఉండేలా చూడాలి" అని పేర్కొన్నారు.సెంటర్‌లో వసతులు,ట్రైనింగ్ సెంటర్ గదులు,వంటశాల,నీటి సరఫరా,శౌచాలయాలు,ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్,ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను పరిశీలించిన ఆయన,తక్షణమే కొంతమేర మెరుగుదలలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్,బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబు,ఎడపల్లి ఎస్సై ఎమ్.రమ,ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుండి 20 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): సోమవారం నిజామాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,ఎలాంటి పైరవీలు లేకుండా,స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 20 ఫిర్యాదు లను స్వీకరించారు.

## ఆ అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చి వేయండి

### చింతూరు సెంటర్లో గల జూబ్లీ పార్క్- అటల్ శాఖ భూమిలోని అక్రమాలను తొలగించండి ఐటిడిఏ ఏపీఓ కి వినతి.



కూనవరం: అక్టోబర్13: (నేటి శుభోదయం) : సోమవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఎర్రంపేటలో పాత పోస్ట్ ఆఫీస్ ముందు లైను యందు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తు నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేయాలని అదేవిధంగా చింతూరు సెంటర్లోని అట్టివిశాఖకు సంబంధించిన జూబ్లీ పార్క్ గా పిలవబడే స్థలంలో సుమారు 50 కి పైగా నాన్ ట్రైబల్స్ స్థిర నివాసాలు అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్నారని, స్థానిక డిఎఫ్ ఓ కి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కావున అటవీ భూముల్లో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారం చేస్తున్న చర్యలు తీసుకుని ఫారెస్ట్ అధికారులపై, మరియు 1/70 ఉల్లంఘించి బహులంతస్తులు కడుతూ ఉన్న చర్యలు తీసుకోని పంచాయితీ, రెవెన్యూ అధికారు ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ చింతూరు ఐటీడీఏ ఏపీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మీడియాకు తెలియజేస్తూ 1/70 చట్టం తీవ్ర ఉల్లంఘనకు గురవుతుందని చట్టాలను అమలు చేయాల్సిన చింతూరు రెవెన్యూ, పంచాయతీ అధికారులు ముడుపులు కు అలవాటు పడి బహులంతస్తులు నిర్మిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా చింతూరు కేంద్రంలో ఉన్న అటవీ శాఖకు సంబంధించిన భూమి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గత ఆరు నెలలుగా చింతూరు డిఎఫ్ఓకి మరియు ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న అటవీ శాఖ సిబ్బంది మాత్రం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఇదే అక్రమాలు ఆదివాసులు చేసి ఉంటే ఇప్పటివరకు చూస్తూ ఊరుకునేవారా? అని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఆదివాసి చట్టాలు నాన్ ట్రైబల్స్ కు చుట్టాలుగా మారుతున్నాయని చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అమ్ముడుపోతున్నారని ఇక ఇలా అయితే ఏజెన్సీలో ఆదివాసి చట్టాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. చింతూరు ఏజెన్సీలో అటవీశాఖ, ప్రభుత్వ ఆర్ అండ్ బి, పంచాయతీ, రెవెన్యూ,ఇతర ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు కట్టిన నాన్ ట్రైబల్స్ పై, చట్టాలు అమలు చేయని అధికారులపై క్రిమినల్ కేసులు వేయాలని అని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షులు కూరా చిట్టిబాబు, కారం సిరామయ్య ఉయిక రత్తయ్య, కారన్ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ చే క్రికెట్ టోర్నమెంట్ విజేత లకుబహుమతులపంపిణీ..

### సి వో ఈ సీ అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ..



మియాపూర్ ప్రతినిధి.. **(నేటి శుభోదయ):** మియాపూర్‌లోని నీలిమ గ్రీన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ (సి వో ఈ సి) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అవార్డు పంపిణీ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలు, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల గ్రహీతలు, బెస్ట్ వికెట్‌కీపర్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్లకు మెమెంటోలు , షీల్డ్స్ అందజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన ప్రసంగంలో "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి అకాడమీలు భవిష్యత్తు క్రీడా ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని పేర్కొన్నారు.విజేతలు, వారి తల్లిదండ్రులను వారి నిరంతర ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ముట్టవారపు, కోచులు దివాకర్, విష్ణు లను, వారి అద్భుత శిక్షణా నైపుణ్యాలు , యువ క్రీడాకారుల ప్రతిభాభివృద్ధిలో చేసిన అంకితభావం కోసం ప్రత్యేకంగా అభినందించారు.



ఈ సందర్భంలో వారికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, మధు, సతీష్, సహా అనేక చిన్నారులు, తల్లిదండ్రులు, కోచులు , గ్రౌండ్ సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు, కార్యక్రమాన్ని మరింత స్పూర్తిదాయకంగా, ఘనతవంతంగా స్మరణీయంగా తీర్చిదిద్దారు.

## చితి మంటల మధ్య చలి కాచుకుంటున్న కాంగ్రెస్

### బిజేపి నేత దేవికి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కుటుంబాల్లో ఆస్తి అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలను ఆసరగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు చితిమంటల మధ్య చలి కాచుకుంటున్నారు అని తెలంగాణ బిజేపి రాష్ట్ర శాఖ కోశాధికారి దేవికి వాసుదేవ రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు నాయకులు ఒక సోదరుడికి అండగా, మరికొందరు నాయకులు మరో సోదరుడి పక్కన చేరి ఆస్థి గొడవలను వీధికెక్కేలా చేస్తున్నారు. ఆస్థుల పంపకాల్లో సోదరుల మధ్య వచ్చిన వివాదాంలో గత ఏడాది ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో నివాసం ఉంటున్న చేకూరి సత్యం బాబు ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అన్నదమ్ముల పంచాయితీలో పెద్ద మనుషులుగా వెళ్లినవారు, సమస్యను తగ్గించి సానుకూల వాతావరణం సృష్టించాలి. కానీ అలా చేయకుండా ఇద్దరి మధ్య గొడవలను పెంచి అందులో తమ స్వలాభాన్ని కాంగ్రెస్ నాయకులు వెతుక్కుంటున్నారు. అందులో భాగంగానే ఒక సోదరుడి ముఖ్యమంత్రికి సన్నిహితుడైన వరంగల్ జిల్లాకు చెందిన కీలక నేత అండగా నిలిచాడు. అందులో భాగంగా డోర్నకల్ నుంచి కొందరు మనుషలను మరో సోదరుడి మీదకు పంపారు. ఆయన తరఫున స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్ దంపతులు మిక్కలినేని మంజుల-నరేంద్ర దంపతులు గొడవకు దిగారు. అన్నదమ్ముల ఆస్తి వివాదంలో తండ్రి ఆత్మహత్య చేసుకోగా, వీరిద్దరు గొడవ రోడ్డున పడింది. కాంగ్రెస్ నాయకత్వం అంటేనే ధమ్కీలు, దందాలు, వసూళ్లు, సెటిల్ మెంట్లు అన్నట్లుగా మారారు. బిల్లులు మంజూరు కావాలంటే, బీ టాక్సులు, పర్మిషన్లు కావాలంటే ఏ టాక్సులు అన్నట్లుగా మారిన పరిస్థితులు. ఎక్కడ రూపాయి వస్తుందంటే, అక్కడ గద్దల్లా వాలిపోయి జనాలను పీక్కుతింటున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే, ప్రజలను చీల్చి, వారి ఆస్తులు లాక్కోవడమే అన్నట్లుగా మారింది. ప్రజాప్రభుత్వం అంటే గూండా రాజ్యాన్ని తీసుకురావడం అన్నట్లుగా మారింది. పోలీసులు సైతం గూండాలకే సహకారం అందిస్తున్నారని ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్పొరేటర్ దంపతులు అంటున్నారంటే, వ్యవస్థ ఏ స్థాయిలో పతనం అయిందో ప్రజలు అర్థం చేసుకోవాలి అని దేవికి వాసుదేవ రావు హితవు పలికారు.

## బకాయిలు విడుదల చేయాలి

### పి డి ఎస్ యు డిమాండ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): బెస్ట్ అవైలబుల్ స్కీం బాధిత విద్యార్థులు,తల్లితండ్రులు చేపట్టిన ధర్నాలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 210 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేద,మధ్య తరగతి ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందిస్తామంటూ గొప్పలు చెప్పుకుంటూ విద్యార్థులను ప్రభుత్వాలు రోడ్డుమీదకి తేవడం దుర్మార్గమన్నారు.కుల సంఘాలకు,మందిరాలకు,ప్రజా ప్రతినిధుల ప్రతినెల జీతా బత్యాలకు,హంగూ ఆర్భాటాలకు,డబ్బులు ఉంటాయి కానీ పేద విద్యార్థులకు విద్యను అందించడానికి మాత్రం రాష్ట్రప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవా అని అన్నారు.భావి భారత పౌరులకు ఉచిత విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు విద్యార్థుల హక్కులను కాలరాస్తూ రోడ్డు మీదకు తేవడం అన్యాయమన్నారు.అటు పాఠశాల,ఇటు కళాశాల,యూనివర్సిటీ విద్యార్థులకు చెల్లించాల్సిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్,స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నింటిని పెండింగ్లో పెట్టి విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు ఆటలాడడం సిగ్గుచేటన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందని అందుకే విద్యార్థులు ప్రజానికం గద్దె దించినారని తెలిపారు.నేటి ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యాన్ని అనుసరిస్తే విద్యార్థులు,ప్రజానీకం గుణపాఠం చెప్తారన్నారు. వెంటనే పెండింగ్ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను తిరిగి పాఠశాలలకు పంపించాల్సిందే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు రెహాన్,సృజన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ డాక్టర్ హరికిశోర్

### డాక్టర్ గండు హరికిశోర్ కు తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డు ప్రదానం చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: శభాష్ హరి కిషోర్ అని సాక్షాత్తు రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం హైదరాబాద్ లోని మంత్రి పొంగులేటి మినిస్టర్ క్వార్టర్స్ లో పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డును మంత్రి పొంగులేటి ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. గత 35 ఏండ్లుగా 2లక్షల మందికిపైగా ఆస్ట్రాలజీ, న్యూమరాలజీ, ఫామిస్ట్, ఫేస్ రీడర్ రంగాల్లో ప్రసిద్ధిగాంచిన మన ఖమ్మం జిల్లా వాసి కావడం గర్వకారణం అని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. ప్రపంప వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొంది ఈరంగాలలో సిద్ధహస్తులు కావడం, ఇటీవల వరల్డ్ బుక్ ఆఫ్ స్టార్ రికార్డ్స్ లో చోటు దక్కించుకోవడం మన భారతదేశానికి ఎంతో గర్వకారణం అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. సంస్కృతం, సాహిత్యం, రచయిత, జ్యోతిష్కుడు, సంఖ్యా శాస్త్రవేత్త, హస్తసాముద్రికుడు, ఫేస్ రీడర్ గా, భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గా, సంస్కృత భాషలో శివపురాణం పుస్తక రచయితగా జాతీయ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడుగా, భారత దేశ వ్యాప్తంగా తన సేవలు అందిస్తున్న



హరికిశోర్ కు ఈ పురస్కారాలే మణిహారాలను మంత్రి ప్రశంసించారు. ఇంత పిన్న వయసులో సంస్కృత భాషలో ఆధ్యాత్మికం ఆధ్యాత్మిక రంగానికి చెందిన శివపురాణం అనే పుస్తకాన్ని రచించడం సాధారణ విషయం కాదని, హరి కిషోర్ కు మంచి భవిష్యత్తు ఉందని ఆయన సేవలను మరింత విస్తరింప చేసి మన ఖమ్మం జిల్లాకు పేరు తీసుకువచ్చి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

## ఆటో యూనియన్ కార్మికుని పరామర్శించిన సిపిఐ ఏఐటియుసి నాయకులు



వైరా అక్టోబర్ 13 నేటి శుభోదయ: నారపనేనిపల్లి గ్రామానికి చెందిన వైరా టు దాసపురం ఆటో యూనియన్ అడ్డా ఎఐటియుసి యూనియన్ సభ్యులు మొగునూరి రాజు గత వారం రోజులు క్రితం తన పొలం వద్దకు వెళ్లి పరిశీలిస్తున్న సమయంలో కళ్ళు తిరిగి పడిపోవటంతో వెంటనే ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్ కి తీసుకుని వెళ్లి సర్జరీ తలకు చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా యూనియన్ నాయకులు అడ్డా సభ్యులు ఈరోజు నారపనేనిపల్లి గ్రామం వెళ్లి మొగునూరు రాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం యూనియన్ తరపున కొంత ఆర్థిక సహాయం అందించి పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు తో పాటు యూనియన్ అధ్యక్షులు అక్కిచెట్టి రామకృష్ణ యూనియన్ సభ్యులు రాంబాబు, ముత్తయ్య ,ఆంధ్రం ,సత్యం రెడ్డి, కృష్ణ ,ఏలియా, తిరుపతయ్య, సైదులు,మునేసు ,వెంకటేశ్వర్లు ,తదితరులు వెళ్లి రాజును .

## వీధి కుక్కలు పట్టివేత





వైరా అక్టోబర్ 13 నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ లాలాపురం గ్రామ శివారులోని జమ్మి కొయ్య బంజర తండాలో స్థానికులు వీధి కుక్కలను పట్టుకొనిమున్సిపాలిటీకి చెందిన వాహనంలో అటవీ ప్రాంతానికి తరలించారు ఇటీవల గత కొద్ది రోజుల క్రితం జమ్మి కొయ్య బంజర తండాలో పిచ్చికుక్క దాడి ఘటనలో ఒకే కుటుంబంలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పందించి ఆ ఊరిలో తిరుగుతున్నటువంటి వీధి కుక్కలను 18 వ వార్డు చెందిన స్థానికుల సహాయంతో పట్టించి వైరా మున్సిపాలిటీ వాహనంలో ఫారెస్ట్ ప్రాంతం లోకి తరలించి వదిలారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తేళ్లూరి వీరయ్య,పాశంగు లపాటి రవి,చింత నిప్పు ప్రసాద్, మోదుగు వెంకట్, ఎస్.కె కాసిం సాహెబ్,మోదుగు శ్రీహరి, భీముడు సభావతి శ్వేత స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

### మంచి మిత్రుని కోల్పోయాం

### టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించి నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీవీస్ చక్రవర్తి, 6 టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, ఉల్లోజ్ రమేష్ ,జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు,ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## 'రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి'

### వైసీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.): తూర్పుగోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ల సమావేశం సోమవారం రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరులో జిల్లా పార్టీ



కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నిర్వహిస్తున్న 'రచ్చబండ' కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తీర్మానించారు. ప్రజల్లోకి మరింత చేరువయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, జిల్లా పరిశీలకులు తిప్పల గురు మూర్తి రెడ్డి, మాజీ హోం మినిస్టర్ తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా, సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు,రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డా.గూడూరి శ్రీనివాస్, సభేళ్ళ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై కూనంనేని ప్రత్యేక దృష్టి

### మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు

### సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు

### త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, సుజాతనగర్, నేటి శుభోదయ ::: నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ విద్యార్థుల

## పాలేరు హైడెల్ పవర్ ప్లాంట్ సందర్శన





ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాలేరు మినీ హైడెల్ పవర్ ప్లాంట్, దాని పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ పర్యటన ద్వారా ఇంజనీరింగ్ కాన్సెప్ట్‌కు ప్రాక్టికల్ కనెక్షన్ ఏర్పడుతుంది, తద్వారా అకడమిక్ జ్ఞానం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు.పాలేరు జలాశయం ఆధారంగా పనిచేసే ఈ హైడెల్ పవర్ ప్లాంట్ సామర్థ్యం 2 మెగావాట్లు (2 ఎం డబ్ల్యూ). ఈ ప్లాంట్ నీటి ప్రవాహం ద్వారా టర్బైన్, జనరేటర్ తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. విద్యార్థులు ఈ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ థియరీ కి ప్రాక్టికల్ అనుభవం






కలిస్తేనే విద్యార్థి సంపూర్ణ ఇంజనీర్‌గా ఎదుగుతాడు అని,పరిశ్రమలో జరిగే ప్రాసెస్‌లను తెలుసుకోవడం ద్వారా ఇది భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని కళాశాల అధికారులు తెలిపారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్య అభివృద్ధి కోసం ఇటువంటి ఇండస్ట్రియల్ విజిట్లను తరచుగా నిర్వహిస్తామని



తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులు పుస్తకాలలో ఉన్న సబ్జెక్టుకు తోడుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందవచ్చు అని మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిచ్చుకోవచ్చు అని అన్నారు. కళాశాల ఎలక్ట్రికల్ హెడ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి పద్ధతులు, టర్బైన్ పని విధానం, కంట్రోల్ ప్యానెల్ ఆపరేషన్స్ వంటి అంశాలపై అవగాహన పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపక బృందం హరినాథ్, వసుంధర, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'కోరుకొండ అగ్రహారం లోని శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువస్తా..'

### ' ఈనెల 24 వ తేదీన ఆలయం పునర్నిర్మాణానికి శంకుస్థాపన..'

### గత వైసిపి ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్ప చేసిందేమీ లేదని ఎమ్మెల్యే ' బత్తుల' మండిపాటు..

### జీర్ణావస్థకు చేరిన శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): కోరుకొండలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం పరిసరాల్లోనే శతాబ్దాల చరిత



కలిగిన మరో దేవాలయం శ్రీ రంగనాథ స్వామి ఆలయం పునర్నిర్మాణం కొరకు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కి, ఆంధ్రప్రదేశ్ దేవాలయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి,ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బలరామకృష్ణ తీసుకెళ్లినట్లు తెలియజేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల పునరుద్ఘాటించారు. జీర్ణావస్థకు చేరిన కోరుకొండ శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని పరిరక్షించి.. పూర్వ వైభవం తీసుకువస్తామని రాజానగరం ఎమ్మెల్యే



పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీన.. శ్రీ రంగనాథ స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. శనివారం కోరుకొండలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని స్వామివారి ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజు బటర్, అన్నవరం దేవస్థానం ఈవో, కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి



ఆలయం అధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరిశీలించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో శ్రీ రంగనాథ స్వామి విగ్రహాన్ని తీసి పక్కకు పెట్టారే తప్ప ఆలయ అభివృద్ధికి చేసిందేమీ లేదని ఎమ్మెల్యే బలరామకృష్ణ విమర్శించారు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని హడావిడి చేసి.. ప్రచారం చేసుకున్నారే తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా.. పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని అన్ని విధాల పునర్నిర్మాణం



చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని పరిరక్షించి, అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కి, ఆంధ్రప్రదేశ్ దేవాలయ శాఖ మంత్రివర్యులు....రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి రాజానగరం నియోజకవర్గంలోని పలు ఆలయాలకు సంబంధించి అభివృద్ధి కి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతులను అందించడం జరిగిందన్నారు.




ఎంపీ పురందేశ్వరి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని.. కోరుకొండ లోని శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈనెల 24వ తేదీన ఆలయాన్ని పునర్నిర్మానం చేసేందుకు శంకుస్థాపన చేయడంతో పాటు శరవేగంతో పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడు తున్నామన్నారు. భక్తులు శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసి తరించేలా శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఉద్ఘాటించారు. ఆయనతోపాటు దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ తో నగరంలో మార్పు స్పష్టంగా కనిపించాలి

### నగర వ్యాప్తంగా రోడ్లు, పార్కులు, సెంటర్లు పూర్తిగా శుభ్రం చేయాలి

### తెల్లవారుజామున నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి అన్నారు. సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలో పర్యటించి, ప్రధాన రహదారులు, పార్కులు, మయూరి సెంటర్, వైరారోడ్, ప్రభుత్వ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ సెంటర్ లలో పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరించే కార్మికులు, జవాలతో కలెక్టర్ ముచ్చటించారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రపర్చాలని, రోడ్డు లో పేరుకపోయిన మట్టి ఎత్తివేయాలని, డివైడర్స్ లోని మొక్కలను కాపాడాలని, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేయాలని సూచించారు. పర్యటనలో బైపాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ రోడ్ లలో మరమత్తులు చేసిన గుంతల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలో పది రోజులపాటు ప్రత్యేక ప్రణాళికతో పారిశుద్ధ్య డ్రైవ్ ను చేపట్టామన్నారు. నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణకు



చర్యలు చేపట్టామన్నారు. చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ రోజువారీ పారిశుధ్య పనులకు దోహదంగా ఉంటుందని అన్నారు.





చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ



తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల




పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు

### ఖమ్మం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు. రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం, కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను నేడు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తు పరిశ్రమల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఏ.టి.సి. కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్ ఇయిర్ పాడ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని, మన ఏ.టీ.సి. లో రోబోటిక్స్ పూర్తిచేసే విద్యార్థులకు అటువంటి పరిశ్రమలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తుందని, దాని నిర్వహణ, మరమ్మత్తుల కొరకు ప్రత్యేక కోర్స్ అందిస్తున్నామని తెలిపారు. ఏటీసి లో అందించే కోర్సులలో విద్యార్థులు నిష్ణాతులుగా తయారు కావాలని, మన దగ్గర సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు రావని నిజంగా నైపుణ్యం ఉన్నప్పుడు ఉపాధి అవకాశాలు అందుతాయని, దీనిని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా సేవారంగం ప్రాధాన్యత నుంచి ఉత్పత్తి రంగం వైపు ప్రయాణం కొనసాగిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రపంచానికి ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం ఆవిర్భవిస్తుందని, ఎప్పటికప్పుడు లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మనం తయారు కావాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ దేశంలో స్కిల్ గ్యాప్ బాగా ఉందని, విద్యార్థులు చేసే కోర్సులకు, బయట పరిశ్రమల అవసరాలకు చాలా తేడాలు ఉన్నాయని గమనించిన ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఏటీసీ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మన రాష్ట్రంలో పెరుగుతుందని, ఈ రంగం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగం రెండూ ఒకేచోట ఉంటూ భూమికి నాభిలా భకైలాసంగా విరాజిల్లుతూ నిత్య పూజలు అందుకుంటూ రాష్ట్రంలోనే రెండవ ప్రముఖ పుణ్య క్షేత్రంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమనీ, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ది చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభ సుమారు 3 లక్షలకు పైగా ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. రాయలసీమ, ఉమ్మడి కర్నూలు జిల్లా, ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అనుచరులు అధిక సంఖ్యలో తరలివచ్చి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# నవీన్ యాదవ్ ను అభినందించిన మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

### చిన్న శ్రీశైలం, నవీన్ యాదవులను సన్మానించిన మల్లి బాబు యాదవ్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారి స్వ గృహంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవుల ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలవాలని, యాదవులమంతా రాజకీయాలు, పార్టీ లు వర్గాలకుతీతంగా అందుకు సహకరిస్తామని నవీన్ యాదవ్ కు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని, నిరంతరం సామాజిక సేవలో, నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాలతో ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంతున్నట్లు తెలిపారు. 17 వ తారీఖున జరిగే నామినేషన్ కార్యక్రమం కు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, తుప్పాతి రవి,రాజు యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

### కందుకూరు మండలంలో గులాబీకి ఎదురుదెబ్బ

### కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్)



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కాంగ్రెస్ కు కంచుకోటగా మారుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఫ్యూచర్ సిటీ ఐకానిక్ గా నిలవటంతో ప్రజలు హస్తంపార్టీ వైపు మొగ్గుతున్నారు. ఇవాళ దాసర్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు జంబుల శివరాంరెడ్డి సహా పలువురు నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరారు. ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్... పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం - మహానగరంగా అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి బహుమతిగా ఇద్దామని సూచించారు. భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# 'బొడ్డు వెంకటరమణ చౌదరి' సారధ్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన టిడిపి యువ నేత 'పరిటాల శ్రీరామ్'

### బొబ్బిలంక నుంచి భారీ మోటార్ బైక్లు ర్యాలీతో ఘన స్వాగతం..

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఎన్డీఏ కూటమి శ్రేణులు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం మునికూడలి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం స్వర్గీయ పరిటాల రవీంద్ర తనయుడు, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. రాజానగరం నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సారధ్యంలో కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఎంతో అట్టహాసంగా జరిపారు. బొబ్బిలంక వంతెన దగ్గర నుంచి భారీ మోటార్ బైక్ ల ర్యాలీతో, తీన్మార్ నృత్యాలతో.. డిజె సౌండ్ సిస్టంలతో.. భారీ స్థాయిలో బాణసంచా కాలుపులతో.. జయ జయ నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా.. యువనేత పరిటాల శ్రీరామ్ కు అఖండ స్వాగతం పలికారు.



రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,



రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తదితర ఎన్డీఏ కూటమి నాయకులుతో కలిసి బొబ్బిలంక నుంచి మునికూడలి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 'రుడా' చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి - రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి బైక్ ర్యాలీలో కూటమి నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ముని కొడవలి గ్రామంలో ప్రతిష్టించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు భారీ విగ్రహాన్ని యువనేత పరిటాల శ్రీరామ్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ 'యుగ పురుషుడు' ఎన్టీఆర్ సాధించిన చరిత్రత్మకమైన ఘట్టాలు, ఎన్నో విషయాలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఎన్టీఆర్ నూతనంగా ఆవిష్కరించిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కొనియాడారు. పరిటాల శ్రీరామ్ కి అడుగున సాలువాలు గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ, సీతానగరం, రాజానగరం, రాజమండ్రి రూరల్ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మునిగిపోతున్న యువకులను కాపాడిన మెరైన్ సిబ్బంది

### మెరైన్ పోలీసులను అభినందించిన పర్యాటకులు



మచిలీపట్నం, అక్టోబర్ 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): బందరు రూరల్ మండలం మంగినపూడి బీచ్ ఆదివారం కావడంతో వివిధ జిల్లాల నుండి వచ్చిన యాత్రికులతో కోలాహలంగా రద్దీగా కిటికీటలాడుతోంది. యాత్రికుల సంఖ్య పెరగడంతో సిబ్బంది జాగ్రత్తలు చెబుతూ పలు సూచనలు ప్రజలకు అందిస్తున్నారు. సముద్ర తీరా ప్రాంతంలో అలల తాకిడికి వచ్చిన యాత్రికులలో కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన నలుగురు ముస్లిం యువకులు కొట్టుకుపోయారు.





ఘటనను గమనించిన సబ్ ఇన్స్పెక్టర్ బోస్, మెరైన్ సిబ్బంది సాయంతో అబ్దుల్ అసిఫ్, ఎండి అన్వర్, ఎస్.కె అర్షాద్, ఎస్.కె సికిందర్ షరీఫ్ అనే యువకులను ప్రాణాలకు తెగించి కాపాడారు. మెరైన్ పోలీసులు సకాలంలో స్పందించి తమ ప్రాణాలను కాపాడారని యువకులు తెలిపారు. యువకులను కాపాడడంలో మెరైన్ పోలీస్ సిబ్బంది చూపించిన సహాయాన్ని యాత్రికులు మెచ్చుకున్నారు.

# పెనుబల్లి మండలం ఓటు చోరీ కార్యక్రమానికి మద్దతుగా సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు



నేటి శుభోదయ దినపత్రిక పెనుబల్లి ప్రతినిధి పాలకుర్తి అక్టోబర్ 13.: పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామం. ఓటు చోరీ కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుబల్లి మండలం. వి ఎం బంజర గ్రామం. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి సంతకాల సేకరణ కార్యక్రమము ఈరోజు న ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేక తోట్టి కాంతయ్య మిట్టపల్లి కిరణ్ కుమార్ వంగ నిరంజన్ గౌడ్ భూక్య పుల్లయ్య వంగా వెంకటేశ్వరరావు బాజీ నాయక్ వినాయక ప్రసాద్ మిద్దె వెంకటేశ్వరరావు చదరాశి పల్లి రామారావు భూక్య ప్రసాద్ ముతుమ్ సత్యం అంకారావు హాము రంజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ కొనసాగింపు : ఖమ్మం రూరల్ ఏసీపీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ ఏడాది ఫిబ్రవరిలో 179 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీస్ తనిఖీలో పట్టబడిన సిద్ధిపేట, నల్లగొండ జిల్లాకు చెందిన పల్లపు రఘు (36) సం, మహమ్మద్ ఖాజా పాషా (29) సం, పై ఆగష్టు 26 న పీడీ యాక్ట్ అమలు చేసిన కూసుమంచి పోలీసులు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలుకు ఇద్దరు నిందుతులు అర్హులని పేర్కొంటూ తెలంగాణ అడ్వైజరీ కమిటీ బోర్డు నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మందపల్లి గ్రామము, చిన్నకోడూరు మండలం, సిద్ధిపేట జిల్లాకు చెందిన పల్లపు రఘు (36) సం:లు (ప్రస్తుతం బుద్ధనగర్, బోడుప్పల్, హైదరాబాద్ నివాసం), వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడెం మండలం, నల్లగొండ జిల్లా చెందిన మహమ్మద్ ఖాజా పాషా (29) సం:లు, సదరు నిందుతులు 2025 ఫిబ్రవరి 24న రాత్రి చేగొమ్మ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కూసుమంచి వైపు నుండి అనుమానస్పదంగా వస్తున్న కారులో తనిఖీ చేయగా 89 లక్షల విలువ గల సుమారు 179కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తునట్లు గుర్తించి అరెస్టు రిమాండ్ తరలించారు. ఆగష్టు 26 న నిందుతులపై అమలు చేసిన పీడీ యాక్ట్ పత్రాలను కూసుమంచి ఇన్స్పెక్టర్ సంజీవ్ నెలకొండపల్లి ఎస్సై సంతోష్ అందజేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీ ఆర్ గవాయ్ పై జరిగిన అనాగరికమైన దాడిని ఖండిస్తూ దాడిని ఢిల్లీ పోలీసులు సుమోటోగా తీసుకొని నిందితుడిని కఠినంగ శిక్షించాలని

### ఎం ఆర్ పి ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ కిన్నెర రమేష్



తిరుమలాయపాలెం అక్టోబర్ 13 ( నేటి శుభోదయ): ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ పిలుపుమేరకు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా తిరుమలాయపాలెం మండలం ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కిన్నెర రమేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఎన్నో కేసుల మీద రోజు విచారణలు జరుగుతూనే ఉంటాయి దేశం మొత్తం చర్చ జరిగిన అయోధ్య రామ మందిరం కేసు కూడా సుప్రీంకోర్టులోనే తీర్పు వచ్చింది రామ మందిరం కట్టాలని వద్దు అని రెండు రకాల వాదనలు విన్నారు అంతే కాకుండా శబరిమలై లోకి కూడా స్త్రీలను అమతించాలా లేదా వద్ద అనే దానిపై కూడా రెండువైపులా వాదనలు జరిగాయి అలాంటప్పుడు ఎవరికైతే కేసు వేశారో వారికి అనుకూలంగా తీర్పు చెప్పలేదని రాలేదని గతంలో ఏ చీఫ్ జస్టిస్ పై దాడి జరగలేదు కేవలం అణగారిన వర్గాలకు చెందిన వారు దళితుడు కాబట్టే బిఆర్ గవాయి పై బూటు విసిరేసారని రమేష్ మాదిగ మండిపడ్డారు. ఈ సంఘటనను బీఆర్ గవాయ్ క్షమించిన భారత దేశ ప్రజలు ప్రజాస్వామిక వాదులు రాజ్యాంగమే పవిత్రంగా భావించే ఏ ఒక్కరు కూడా ఈ సంఘటనను తేలికగా తీసుకోమని నిందితుని కఠినంగా శిక్షించాలని ఢిల్లీ పోలీసులు కేసును సుమోటోగా స్వీకరించాలని లోతుగా విచారణ జరిపించి సిజెఐ బి.ఆర్ గవాయి కి భద్రత పెంచాలని డిమాండ్ చేశారు.

# ఆర్జేసి పూర్వ విద్యార్థి కుటుంబానికి 60వేల సహాయం అందించిన పూర్వ విద్యార్థులు



ఖమ్మం , నేటి శుభోదయ ::: నగరం లోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి కళాశాల పూర్వ విద్యార్థి పోలం శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయనది పేద కుటుంబం కావడం తో కళాశాల పూర్వ విద్యార్థులు సమకూర్చిన 60వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబానికి అందజేశారు. ఈ నగదు ను కళాశాల పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ కుమార్తె కు ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నిరుపేద తోటి విద్యార్థి కి అండగా నిలవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య,కళాశాల పూర్వ విద్యార్థులుజగదీశ్,సూర్య, సంధ్య,శిరీష,లక్ష్మీనారాయణ,వెంకట్,సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# జస్టిస్ సిజే గవాయిపై దాడి చేయడం రాజ్యాంగం పైన దాడి చేయడమే సీజే పై దాడిని ఖండించిన

### సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్




తిరుమలాయపాలెం మండలం అక్టోబర్ 13 (నేటి శుభోదయ): జస్టిస్ సిజే గవాయిపై దాడి చేయడం రాజ్యాంగం పైన దాడి దాడి చేయడమేనని ఇది దుర్మార్గమైన చర్యని సిపిఎం పాలే డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తీవ్రంగా ఖండించారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం దాసరి మహేంద్ర అధ్యక్షతన జరిగింది ఈ ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ భారత దేశంలో అత్యున్నతమైనటువంటి సీజే గవాయిపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్యని సీజేపై దాడిని రాజ్యాంగం పై దాడి చేసినట్టుగా నే ఉంటుందని అట్లాంటి చర్యలను దేశ ప్రజలందరూ ఖండించాలని అతనిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని బండి రమేష్ పిలుపునిచ్చారు అట్లాగే దేశంలో మతోన్మాద శక్తులు ఆర్ఎస్ఎస్ వ్యక్తులు అరాచకాలు సృష్టిస్తున్నారని ఈ భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో ఏనాడు పాల్గొనని ఆర్ఎస్ఎస్ సంస్థలు ఈ దేశంలోని దేశ చరిత్రలో దేశం కోసం పని చేసిన ఆర్ఎస్ఎస్ నాయకులు ఎవరూ అంటే చెప్పలేని వారు ఈరోజు భారత వ్యవస్థ పైన దాడి చేయుచున్నారని వారి చర్యలను దేశ ప్రజలందరూ ఐక్యంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ డి బషీరుద్దీన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాభుల సుధాకరరావు ,తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, దాసరి మహేందర్, వర్షపొంగు వీరన్న, పప్పుల ప్రసాద్, కొలిచలం స్వామి, బానోత్ బాలు, దొడ్డ లింగస్వామి, వాలియా, నెర్సుల వెంకటేష్, పులకాని వెంకట నరసయ్య, కొమ్ము నాగేశ్వరరావు, సోమ పొంగు రాము, బొడ్డు లక్ష్మీనారాయణ ,షేక్ పత్తే అహ్మద్, గాదే వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ( డి సి సి ) ఎంపికపై అభిప్రాయ సేకరణకు కాంగ్రెస్ నాయకులు హాజరవ్వాలి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్



తిరుమలాయపాలెం అక్టోబర్ 13 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆహ్వానం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపికపై అభిప్రాయ సేకరణ కొరకు మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం తిరుమలాయపాలెం మండల బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ తెలిపారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) నియామక ప్రక్రియలో భాగంగా అభిప్రాయ సేకరణకు ఏఐసీసీ ఆదేశాలు, పీసీసీ సూచనల మేరకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ,తిరుమలాయపాలెం మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 14వ తేదీ మంగళవారం (రేపు) ఉదయం 10 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో గల అమ్మ ఫంక్షన్ హాల్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతు కాంగ్రెస్ నాయకులు హాజరుకావాలని ఆయన తెలిపారు

# వ్యవసాయ సాగులో పురుగుమందుల వాడకాలను మానివేయాలి

### సేంద్రీయ వ్యవసాయాన్ని చేపట్టాలి - మహిళా కార్యదర్శి పార్వతి




పులిచెర్ల, అక్టోబర్ 13,(నేటి శుభోదయ) : వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి బండి పార్వతి ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయ కూలీలతో సమా వేషం జరిపి పురుగుమందులు హానికరం పురుగుమందుల వాడడం వల్ల అనేక జబ్బులు కు గురి అవుతున్నారు. ఈ పురుగు మందుల వాడడం వల్ల అల్సరు పెరాలసిస్ తలనొప్పి కనుల జబ్బులు గుండె నొప్పి కిడ్నీ సమస్యలు ఊపిరి సమస్యలు చర్మవ్యాధులు మహిళలకు గర్భకోశ సమస్యలు మొదలగు సమస్యలు వస్తున్నాయని వివరించడం జరిగింది అదేవిధంగా పురుగుమందు వాడేటప్పుడు మాస్కులు బ్లౌజులు సాక్షులు టోపీ వాడాలని తెలపడం జరిగింది పురుగుమందు వాడిన పంటలు తిని చాలామంది ఇబ్బందులు పాలు అవుతున్నారు క్యాన్సర్లు కూడా వస్తున్నాయి కాబట్టి పురుగుమందులు మాని సాంప్రదాయ పంటలు పండించే విధంగా అలవాటు చేసుకోవాలని పేడేరు దగ్గర ఆకులతో తయారుచేసిన ఎరువులను వాడి ప్రకృతి వ్యవసాయం చేయడానికి అలవాటు చేసుకోవాలని అందరి ఆరోగ్యాలు కాపాడుకోవాలని అదేవిధంగా కూలీలకు రోజుకి 850 రూపాయలు కూలి ఇవ్వాలని పని ఒత్తిడి తగ్గించాలని పని సమయంలో విశ్రాంతినివ్వాలని తెలియజేయడం జరిగింది ప్రభుత్వం చొరవ తీసుకొని పురుగుమందుల వాడడం రద్దుచేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరడమైనది కూలీలు పులిచెర్ల దగ్గర పనిచేస్తుండగా వీరితో మాట్లాడి అవగాహన కల్పించడం జరిగింది కూలీలు, మండల వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ప్రెసిడెంట్ పి వెంకట మునిస్వామి పాలవడం జరిగింది.

# ఓటు చోర్ గది చోడ్ దేశవ్యాప్త కార్యక్రమం భాగంగా ఈరోజు తల్లాడ పట్టణం నందు



నేటి శుభోదయ దినపత్రిక తల్లాడ ప్రతినిధి పాలకుర్తి. అక్టోబర్ 13.: తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమ్మలాల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఉదయం నుంచి 250 సంతకాలను సేకరించి తల్లాడ పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన



కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ కి అందించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ మాట్లాడుతూ ఈ సంతకాల సేకరణలో తమ వంతు కృషిచేసిన మాజీ ఆరో వార్డు నెంబర్ గుడిపల్లి రమాదేవి గుడిపల్లి గోపి షేక్ పాషా తదితరులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షిప్ జవహర్లాల్ ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు తమ్మినేని వెంకటేష్ ఉప్పాల నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, అక్టోబర్ 13,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ కాశీ విశ్వత స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామికి ఆరుద్ర నక్షత్రం సోమవారం రావడం విశేషమైన రోజు. ఈ సందర్భంగా ఆలయంలో పంచామృత అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా లంగారించారు అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## సి. పి. ఆర్. పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### వైద్యులు అనురాధ, నాగరాజులు



గుడివాడ, అక్టోబర్ 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) స్థానిక ఐఎంఏ హాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో సీపీర్ (కార్డియో పలమనరి రీసక్సీటేషన్)పై అవగాహనా సధస్సు జరిగింది. ఆదివారం ఐఎంఏ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విజయవాడ అంకురా హాస్పిటల్ వైద్యులు డా పి. అనురూప, డా వి. నాగరాజా లు ప్రైవేట్ హాస్పిటల్స్ సిబ్బంది 60 మందికి సీపీర్ గురుంచి అవగాహన కలగజేశారు . ఈ అవగాహన సదస్సులో శిక్షణ తీసుకున్నవాళ్లకు సర్టిఫికెట్స్ అందచేశారు. సందర్భాన్ని పురస్కరించుకుని గుడివాడ ఐఎంఏ అధ్యక్షులు డా మాగంటి శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు డా పి వంశీ సిపిఆర్ శిక్షణ పై మాట్లాడుతూ కరోనా తర్వాత గుండె సంబంధిత మరణాలు పెరిగాయని, ఈ మధ్యకాలంలో ఒక ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థి క్రికెట్ ఆడుతూ మరణించారని, విద్యార్థుల్లో సిపిఆర్ మీద అవగాహన ఉండుంటే ఆ విద్యార్థి కి ప్రాణ భిక్ష లభించేదని, వివిధ రంగాలకు చెందిన వారు, పౌరులు, ఆర్ ఎం పి ఎం పి వైద్యులు సిపిఆర్ మీద అవగాహన కలిగి ఉండటం ద్వారా అటువంటి మరణాలను నివారించవచ్చునని వారు అన్నారు. కార్డియో పలమనరి రీసక్సిటేషన్ (సీపీర్) కార్యక్రమంలో కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ యలమంచిలి నాగేశ్వరావు, సెక్రటరీ. గుత్తపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి రమణ మూర్తి, పాస్ట్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర రావు, పి చంద్రశేఖర రావు,వి శంకర రావు, పి రామకృష్ణ, డా ఎం శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస చౌదరి,ఎజ్ ప్రసాద్, బి రామారావు, పి వి ఆర్ రెడ్డి, కె శ్రీనివాస్.సాగరాజు ఉదయభాస్కర రాజు, తదితరులు పాల్గొన్నారు.



## గార్మి షరీఫ్ పండుగను జరుపుకోవడం సంతోషం

### గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్. బూరగడ్డ శ్రీకాంత్



గుడివాడ, అక్టోబర్ 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన గార్మి షరీఫ్ (జండాల పండుగ) ను జరుపుకోవడం సంతోషంగా ఉందని జనసేన పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. సోమవారం గుడివాడ పట్టణం 11 వ వార్డు లోని షాహె నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ జబిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో మత పెద్దల తో కలిసి పాల్గొన్న టిడిపి,జనసేన నాయకులు పాల్గొన్నారు. గుడివాడ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాముకు టిడిపి నాయకుడు సయ్యద్ జబిన్ గార్మి షరీఫ్ శుభాకాంక్షలు తెలిపారు.గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ షాహె నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో గార్మి షరీఫ్ అనేది ముస్లింలు ఘనంగా జరుపుకునే ఒక పండుగని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి గార్మి షరీఫ్ జండా ఊరేగింపు నిర్వహిస్తారని, ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో గ్యార్మి షరీఫ్ పండగను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇంత ఘనంగా 11వ వార్డ్ నందు నిర్వహించినందుకు సాహెా నూర్ జెండా కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జగన్ మోహన్ ,లింగం ప్రసాద్ ,పొండ్రాజు సాంబయ్య ,వెనిగండ్ల చిన్ని, కడియాల గణేష్ ,సునీల్ ,చిన్న , ఉమ్మాయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇబ్రహీం, జానీ షరీఫ్, మున్నార్, మౌలాలి,రఫీ, మొబిన్, కార్ రఫీ, సయ్యద్ గఫ్నార్, జనసేన నాయకులువేములు రినాథ్, పడాల పూర్ణ, ఇమ్మిడిశెట్టి భాను, కమిటీ సభ్యులు యసీన, బాబులా, అబిలా, ఘని, సలీం, ఇరాన్, హాజీ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హక్కులకై పోరాటం.. పల్నాటి యాదయ్య

### బీసీలకు 42 శాతం రిజ పల్నాటి యాదయ్యర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్.. పల్నాటి యాదయ్య



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ... బీసీలకు 42% రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన శంషాబాద్ లో నిరసన కార్యక్రమం చేయబోతున్నట్లుగా తెలియజేశారు ఈ యొక్క నిరసన కార్యక్రమానికి సిపిఐ పార్టీ ప్రజా ప్రతినిధులందరూ బీసీ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ యొక్క నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు

## ఉరివేసుకొని యువకుడి మృతి

### మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ముత్తారం:నేటి శుభోదయ-13: ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లయ్య, సునీత దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడైన ఎడ్ల అజయ్ (25) ఆదివారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉండగా ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అజయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సోమవారం మంథని పట్టణానికి తీసుకురాగా అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విషయము తెలపగా వారు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, పోస్టుమార్టం ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా,సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంమ్ టు ఏపీ ప్రిఫర్ గుడివాడ ఐటి నిపుణులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆహ్వానం

- ప్రముఖ ఐటీ నిపుణులు న్యూ జెర్సీలో నిర్వహించిన 'మీట్ – గ్రీట్' సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాము
- సంస్థలు నెలకొల్పేందుకు గుడివాడలో ఉన్న అవకాశాలు వివరించిన ఎమ్మెల్యే
- గుడివాడ పరిసర గ్రామాల్లో ప్రతిభావంతులకు కొదవలేదు
- ఐటీ సంస్థలు నెలకొల్పే వారికి అన్ని విధాలుగా సహకరిస్తాం: ఎమ్మెల్యే రాము
- గుడివాడ గ్లోబల్ సిటీ కావాలన్నదే నా లక్ష్యం.
- గుడివాడలో నెలకొల్పిన తొలి ఐటి సంస్థ ప్రిన్స్ స్టన్ విజయవంతంగా కొనసాగుతుంది.
- గుడివాడలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో...ఎందరో ప్రతిభావంతులు పాల్గొన్నారు:ప్రిన్స్ స్టన్ సీఈఓ రవి



న్యూజెర్సీ, గుడివాడ, అక్టోబర్ 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) దేశ విదేశాల్లోని ఐటీ నిపుణులు ఆంధ్రప్రదేశ్ లో ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.కమ్ టు ఏపీ ప్రిఫర్ గుడివాడ అంటూ ఐటీ నిపుణులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాము నినదించారు. అమెరికా న్యూ జెర్సీలోని ప్రిన్స్ స్టన్ ఐటీ సంస్థ కేంద్ర కార్యాలయంలో ప్రముఖ ఐటీ నిపుణులు నిర్వహించిన మీట్ %౦% గ్రీట్ సమావేశానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము ఐటి సంస్థలు నెలకొల్పేందుకు గుడివాడలో ఉన్న అవకాశాలను వివరించారు. ఇప్పటికే గుడివాడలో విజయవంతంగా ప్రిన్స్ స్టన్ సంస్థ తన కార్యాలపాలను విజయవంతంగా కొనసాగిస్తుందని సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాముకు సమావేశంలో పాల్గొన్న ఐటీ నిపుణులు గౌరవ సత్కారం చేశారు. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... సమావేశంలో పాల్గొన్న ఐటీ నిపుణులకు మరియు గుడివాడలో ఐటీ సంస్థ నెలకొల్పిన రవి కారం శెట్టికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ మరియు పరిసర ప్రాంతాల్లో ప్రతిభావంతులకు కొదవలేదని, ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు రాష్ట్రంలో ముఖ్యంగా గుడివాడలో అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. గుడివాడలో ప్రిన్స్ స్టన్ ఐటీ సెంటర్ తన సేవలను విజయవంతంగా కొనసాగిస్తుందని, మరింతమంది గుడివాడ వచ్చి తమ సంస్థలు నెలకొల్పితే అన్ని విధాలుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అదేవిధంగా పి.4 స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ప్రవాసాంధ్రులతో అనేక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు ఎంతో మంచి లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి.4లో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యే రాము...పి 4 ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్స్ స్టన్ ఐటీ సంస్థ సీఈవో రవి కారం శెట్టి మాట్లాడుతూ గుడివాడలో ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా తన సహకారం అందించారని తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చేందుకు స్థానికంగా నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఎందరో ప్రతిభావంతులు పాల్గొన్నారని ఆయన చెప్పారు. మేము ఊహించిన దాని కంటే ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం, ప్రజలు మాకు ఎంతో సహకారం అందించారని రవి పేర్కొన్నారు. గుడివాడలో ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని, మరింత మంది ముందుకు వచ్చి సంస్థలు నెలకొల్పాలని సమావేశంలో రవి కారం శెట్టి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు ఐటి పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జడ్జిస్ బిఆర్ గవాయి పై దాడిని ఖండించిన.. రావుగళ్ల బాబు మాదిగ

### నిందితులపై క్రిమినల్ కేసులు పెట్టాలి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ మాట్లాడుతూ...సిజే గవై మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా





సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి గారి పై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలి.దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేసి కఠినంగా శిక్షించాలి.చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే. గవాయి మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు మహాధర్నా. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలిక తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారణ ఆయుధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవాలని, పత్రికల్లో వచ్చిన వార్తలను అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసి సుమోటోగా న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ భావించి క్రిమినల్ కేసులు బుక్ చేసి శిక్షించాలని అన్నారు దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ మా పోరాటం ఆగదని, 17న దేశ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మండల కార్యాలయాలను ముట్టడిస్తామని, 22న ఛలో హైదరాబాద్ తో భారీ నిరసన ప్రదర్శన ర్యాలీని చేపట్టి ఆందోళన నిర్వహిస్తామని, అనంతరం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్గడ్, పాండిచ్చేరి, ఢిల్లీ రాష్ట్రాల్లో ఆందోళన నిర్వహించి ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తృతం చేస్తూ న్యాయ వ్యవస్థను, భారత రాజ్యాంగాన్ని దాడులకు పాల్పడే వ్యక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిని సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బక్కని రవి మాదిగ, బొర్ర రవి మాదిగ, విహెచ్పిఎస్ శ్రీనివాస చారి, కొత్తూరు రమేష్ మాదిగ, ఆత రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జుట్టు సతీష్ మాదిగ, ములి మహేష్ మాదిగ, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, నాగభూషణ్ మాదిగ, కెన్నెర రాజు మాదిగ, కుడుం శ్రీనివాస్ మాదిగ, అబ్బు రమేష్ మాదిగ, మహేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ , సింగ్గదాసరి నరేష్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, ఐంటికల రాజు మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీను మాదిగ మహేష్ మాదిగ తదితరులందరూ పాలుగొన్నారు

# సరస్వతి నిలయంగా మంథని అభివృద్ధి

### మంత్రి డి.శ్రీధర్ బాబు

### 45 కోట్లతో మంథని కు నూతన ఏ.టి.సి మంజూరు

### కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల మంజూరు

### ఏటీసీ విద్యార్థులకు ప్రతి నెలా 2000 రూపాయల స్కాలర్ షిప్

### మంథని క్యాంపు కార్యాలయంలో సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, అక్టోబర్-13, నేటిశుభోదయ: సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో రామగిరి కమాన్పూర్ మంథని ముత్తారం మండలాలకు సంబంధించి 87 మంది లబ్దిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కులు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు.పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఏ.టి.సి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవలే కాలంలో 35 కోట్ల రూపాయలతో ఏటిసి ప్రారంభించామని మంత్రి తెలిపారు.45 కోట్ల రూపాయల ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గం తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఏ.టి.సి కేంద్రం ఏర్పాటు కాబోతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ సెంటర్, రైతు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.యువతకు మార్గదర్శకం చేసేందుకు ఏ.టి.సి సెంటర్ ఏర్పాటు కాబోతుందని అన్నారు.మంథని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలో వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. పట్టణంలో నిర్మించే కమ్యూనిటీ హాల్స్ మంథని ప్రజలు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని అన్నారు.మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో 30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు వేసామని, అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు,మున్నూరు కాపు భవనానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. మధన పోచమ్మ ఆలయ అభివృద్ధికి 25 లక్షల, విఠాయ మండపం 10 లక్షలు, మహా లక్ష్మి దేవాలయానికి 10 లక్షలు, చిన్నప్ప-పెద్దప్ప ఆలయానికి 10 లక్షలు, మహిళా భవనానికి 50 లక్షల కేటాయించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల రిక్రియేషన్ భవనానికి 50 లక్షల మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజల ఇంట్లో వివాహాల సమయంలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి కమ్యూనిటీ వాళ్లు చిన్న కమిటీ ఏర్పాటు చేసుకుని త్వరగా తిను కమిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేసుకోవడంలో కృషి చేయాలని అన్నారు. కమిటీ హాల్స్ నిర్మాణానికి అవసరమైన భూమి ఎంపిక చేసి త్వరగా టెండర్ల పిలవాలని మంత్రి అధికారులను ఆదేశాలు జారీ చేశారు.ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతినెల 2000 రూపాయలను స్కాలర్షిప్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాటారం మండలం లో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్




మంథని / కాటారం, అక్టోబర్-13, నేటిశుభోదయ: మంథని నియోజకవర్గం లోని కాటారం మండలం వీరాపూర్ గ్రామంలో వెనగంటి బుచ్చిరెడ్డి ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఓడిపిలవంచ గ్రామంలో ఇసునం లక్ష్మీ ఇటీవల పిడుగు పాటు తో మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి పలు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు




మంథని రూరల్, అక్టోబర్-13, నేటిశుభోదయ: మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో అక్కపాక గణేష్,అడ్డూరివెంకటలక్ష్మి, చిత్తారి లక్ష్మీ, కొయ్యల శ్రీకాంత్,తోటపల్లి భూమయ్య మరణించగా వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు పులి రవి సోదరుడు పుల్లె సాధయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి పరామర్శించి భరోసా కల్పించారు. కాస అజయ్ ఇటీవలే ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బిట్టు పల్లి గ్రామంలో గుండేటి రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన పాలమాకుల కాలనీవాసులు.





రాజేంద్ర నగర్,అక్టోబర్13(నేటి శుభోదయ):శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కళబాయి బస్తి వాసులు మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ఎన్నో ఏండ్ల నుంచి కాలనీలో డ్రైనేజీ మురుగునీరు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరడంతో, అందుకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే దానికి సంబంధించి నిధులు మంజూరు చేసి పనులు పూర్తిచేస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుడాల ఇందిరా కృష్ణయ్య గౌడ్,కొడావత్ సరితా రవీందర్ నాయక్,పార్టీ మండల ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్,పార్టీ గ్రామ అధ్యక్షులు మనోజ్ కుమార్,ఉత్తమ్,కాలనీ వాసులు వెంకన్న,పంతులు,బోయ చెన్నయ్య,సారా బాలరాజు,చెవుల సురేష్,కావలి మల్లేష్,నీళ్ళ శ్రీనివాస్,బోయ రామచంద్రయ్య,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ శుభ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ మనువడి,మానవతా కార్యమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్,అక్టోబర్13(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గ వర్గ పరిధి మైలార్ దేవ్ పల్లి దుర్గా కన్వెన్షన్లో గౌడ జాతి ముద్దు బిడ్డ రంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు టి ప్రేమ్ దాస్ గౌడ్ మనవడు మనవరాళ్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ విచ్చేశారు.అనంతరం చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే తో పాటు బండ్ల గూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్,కార్పొరేటర్ గొకరి సురేష్ గౌడ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,చిన్న గోల్కొండ పిఏసిఎస్ చైర్మన్ బొమ్మ.దవణాకర్ గౌడ్,శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,పాలమాకుల మాజీ ఎంపీటీసీ సభ్యులు గుడాల కృష్ణయ్య గౌడ్,మురళి గౌడ్,నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు టపాకాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలి



పులిచెర్ల, అక్టోబర్ 13,(నేటి శుభోదయ) : నిబంధనల మేరకు టపాకాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు.. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులో సోమవారం పులిచెర్ల తాసిల్దార్ జయసింహ ఆదేశాల మేరకు డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ విక్రయ కేంద్రాల స్థల పరిశీలన జరిపారు. విక్రయ కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఉండాలని నిబంధనలు లేకపోతే ప్రభుత్వపరంగా చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం దుకాణాల ఏర్పాటు పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు పుట్టా,అనిల్ కుమార్, కిషోర్, అన్సర్ భాష పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వరరావు కళాశాల

## వజ్రోత్సవ నిర్వాహణ కమిటీ ఏర్పాటు

గుడివాడ, అక్టోబర్ 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) డిసెంబర్ 16,17,18వ తేదీలలో జరగబోయే అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు నిర్వాహణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల కార్యదర్శి, కరెస్పాండెంట్ కె. ఎస్. అప్పారావు తెలిపారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా కె. ఎస్. అప్పారావు, అధ్యక్షులుగా కొల్లి శ్రీనివాసరరావు, ఉపాధ్యక్షులుగా పర్వతనేని కృష్ణప్రసాద్, కార్యదర్శిగా డాక్టర్ సూరపనేని శ్రీనివాసరరావు,కోశాధికారిగా పునుకొల్లు రాజభూషణరావు, సభ్యులుగా లింగం రామకృష్ణప్రసాద్(ఎల్. ఆర్. కె), ఉపాధ్రష్ట రామస్వామి శాస్త్రి, బొప్పన రామకుటుంబరావు, డాక్టర్ పి. జే. ఎస్. కుమార్, కొల్లి రమణకుమార్ లు ఉంటారని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థుల ప్రతిభ





రాజేంద్ర నగర్,అక్టోబర్13(నేటి శుభోదయ):ఆదియోగి పరమేశ్వర యోగ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించి,పతకాల వర్షం కురిపించారు.అనంతరం ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కూడా తమ సొంతం చేసుకున్నారు.ఈ పోటీలకు హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన సురేష్ నాయుడు విద్యార్థులను అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..కృషి,క్రమశిక్షణను,విద్యార్థుల నిరంతర సాధన,గురువుల మార్గదర్శకత్వం,తల్లిదండ్రుల ప్రోత్సాహం,వీటన్నింటి ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.జల్లి సమన్వి సాయిరాం ముదిరాజ్,నార్సింగి మాజీ ఎంపీటీసీ మొదటి కుమార్తె సెకండ్ క్లాస్,బంగారు పతకం సాధించడం జరిగిందన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

### ఇప్పటికే రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారు

### రైతుకు మద్దతు ధర కచ్చితంగా చెల్లించాలి

### మాజీ ఎమ్మెల్యే వై మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



షాద్ నగర్,అక్టోబర్13(నేటి శుభోదయ): మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సూచించారు.గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఇప్పటికే పంటలను కోస్తూ ధాన్యాన్ని నిల్వ చేసుకుంటున్నారని, కొందరు రైతులు తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ యేడు మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందని,అందుకు తగిన విధంగా ప్రభుత్వం మౌలిక వసతులను కల్పించాలని కోరారు.ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 ఉందని,ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధర వర్తించే విధంగా సమంత శాఖ అధికారులు చొరవ చూపాలని కోరారు.పలు ప్రాంతాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల రైతులు తమ పంటను కేవలం రూ.1800 నుంచి 2000 లకే క్వింటాలు చొప్పున అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన దినోత్సవం




రాజేంద్ర నగర్,అక్టోబర్13(నేటి శుభోదయ):ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన దినోత్సవం జరిగింది.వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్.విద్యాసాగర్ ఆన్ లైన్ విధానం లో ఈ కార్యక్రమం నిర్వహించారు.దీని లో విశ్వ విద్యాలయ అధికారులు,కంట్రోలర్ శ్రీనివాసరావు,జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజి,వర్సిటీ పరిధి లోని కళాశాలల అసోసియేట్ డీన్స్,పరిశోధనా స్థానాల అధిపతులు,అసోసియేట్ డైరక్టర్స్ ఆఫ్ రీసెర్చ్,కృషి విజ్ఞాన కేంద్రాల సమన్వయ కర్తలు పాల్గొన్నారు.సమాచార హక్కు చట్టం అమలు గురించి రిజిస్ట్రార్ విద్యాసాగర్,కంట్రోలర్ కె.శ్రీనివాసరావులు వివరించారు.సమాచార చట్టం అమలు పై రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిరంతరం సమీక్ష చేస్తున్నాయని విద్యాసాగర్ తెలిపారు.ప్రతి అధికారి ఈ చట్టం పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని వర్సిటీ పౌర సంబంధాల అధికారి డాక్టర్ వి.సుధాకర్,సహాయ పౌర సంబంధాల అధికారి టి. మార్ఫ్ బాబు లు సమన్వయం చేసారు.

# సామాస్ఫిట్ ఓపెన్ తాయ్క్వాండో ఛాంపియన్‌షిప్-2025 ఘనంగా నిర్వహణ




రాజేంద్ర నగర్,అక్టోబర్13(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుందర్ గార్డెన్స్‌లో మహ్యాన్నం సామాస్ఫిట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడవ ఓపెన్ తాయ్క్వాండో ఛాంపియన్‌షిప్ -2025 ను మొదలు పెట్టడం జరిగిందన్నారు.సామాస్ఫిట్ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ సోమ తెలిపారు.ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 370 మంది క్రీడాకారులు పాల్గొని తమ తమ ప్రతిభలను సాయంత్రం వరకు చాటుకున్నారనీ తాయ్క్వాండో ద్వారా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది మంచి వేదిక అని తెలిపారు.అలాగే తాయ్ క్వాండో కేవలం క్రీడ మాత్రమే కాకుండా సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ)ఫిట్‌నెస్ కోసం అత్యుత్తమ మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి హాజరై తాయ్ క్వాండో పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు.అలాగే ఆటల పోటీలకు ప్రత్యేక అతిథులుగా సురేష్ దరెళ్ళి, మలిక్,మొయిన్,హనుమంతు తదితరులు హాజరయ్యారనీ,సామాస్ఫిట్ కార్యక్రమాన్ని రాత్రి వరకు దిగ్విజయంగా నిర్వహించ బడిన తత్పర్యంతం విజేతలకు మెడల్స్ ప్రదానం చేయడం జరిగింది.ఛాంపియన్‌షిప్ కోచ్‌లుగా రాజు,విశాల్,జైరామ్,ఇతరులుసక్రియంగా పాల్గొని,క్రీడాకారులకు మార్గదర్శకత్వం వహించారు.సామాస్ఫిట్ అకాడమీ తరపున ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి, పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు తెలియజేశారు.







# మా ఊరికి బస్సు వేయండి..




**(నేటి శుభోదయ):** అంటూ కర్లపాలెం మండలంలోని గణపవరం, చిన్నపులుగు వారిపాలెం, పెదపువారిపాలెం, కేశవపురి, కట్టవాద గ్రామాలకు చెందిన మహిళలు సోమవారం బాపట్ల వెళ్లి బాపట్ల ఆర్టిసి బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. బాపట్ల నుంచి పెదపులు వారిపాలెం వరకు గతంలో బస్సు ఉండేదని దానిని తొలగించడం వలన గ్రామస్తులకు అసౌకర్యంగా ఉందని బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలకు, హాస్పటల్లకు వెళ్లే రోగులకు, పనులకు వెళ్లే కూలీలకు వారికి బస్సు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందిగా ఉందని ఆర్టీసీ డిఎంకు మొర పెట్టుకున్నారు.

## బాపట్ల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో, రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ప్రోత్సహిస్తూ కుటీర పరిశ్రమ లాగా పెంపొందిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలతో ప్రదర్శనగా వెళ్లి ప్రొహిబిషను మరియు ఎక్సైజ్ శాఖ అధికారికి మెమొరండం అందజేత




**(నేటి శుభోదయ):** బాపట్ల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో, రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ప్రోత్సహిస్తూ కుటీర పరిశ్రమ లాగా పెంపొందిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలతో ప్రదర్శనగా వెళ్లి ప్రొహిబిషను మరియు ఎక్సైజ్ శాఖ అధికారికి మెమొరండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వమే నకిలీ మద్యాన్ని ప్రోత్సహించే విధానాన్ని చెప్పటం దారుణమని దీనివల్ల పేదల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వాసుపత్రిలని, కాలేజీలని నిర్మించాలని చూస్తే ఈ ప్రభుత్వం కల్తీమద్యంతో వాళ్ళ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నదని అన్నారు. గతంలో బాపట్లలో ప్రభుత్వ ఆధ్వర్యంలో 16 షాపులు నడిస్తే ఈరోజు 59 గ్రామాల్లోనూ పట్టణంలోనూ విరివిగా బెల్ట్ దుకాణాలు పెరిగిపోయాయని అన్నారు. పిట్టలవానిపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు బడుగు మాధవి మాట్లాడుతూ.... పేదల జీవితాలు నారావారి సారా వల్ల కూలిపోతున్నాయని దీని తక్షణమే అరికట్టాలని అన్నారు. బాపట్ల ఆర్టిఐ విభాగ అధ్యక్షులు జోగి రాజా మాట్లాడుతూ.... అధికారంలో రాకముందున నాణ్యమైన మద్యం తక్కువ దొరకే అందిస్తామని నమ్మబలికిన చంద్రబాబునాయుడు ఈ కూటమి ప్రభుత్వం రాగానే నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిలగడ్డ చెంచయ్య, బాపట్ల మండలం ఎంపీపీ హరిబాబు , బాపట్ల మండల అధ్యక్షులు మరిప్రోలు ఏడుకొండలు రెడ్డి , అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, బీసీ సెల్ అధ్యక్షులు పీట వేణు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, నామన చక్రపాణి, రాజా, గుదారంకయ్య,పట్టణ బీసీ నాయకులు వెంకట్రావు, మండల నాయకులు సుబ్బారావు, పట్టణ ప్రతినిధి ఇమ్మడిశెట్టి శ్రీను, పవన్, అడే చందు, లక్ష్మణ్, చంటి, కొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దివ్యాంగుని వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ వి. వినోద్ కుమార్...



# చినుకు పడితే చిత్తడే





ఏన్కూర్ ,నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కి వెళ్లే దారి బురద మయంగా మారింది .మరోవైపు ఏన్కూర్ - రేపల్లె వాడ కు వెళ్లే ప్రధాన మార్గంలో సీతారామ ప్రాజెక్టు వద్ద మోకాళ్ళ లోతు గుంత కారణంగా ద్విచక్ర వాహనదారుల కు ప్రమాదం పొంచి ఉందని ,దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఈ దుస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా కాలేజీ రోడ్డు మార్గాన్ని తక్షణమే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. చినుకు పడితే చాలు చిత్తడిగా ఉంది అని దీంతో కాలేజీకి వెళ్లాలంటే నరక ప్రాయంగా మారిందని విద్యార్థులు తెలిపారు. ఏన్కూర్-రేపల్లె వాడ వెళ్లే రోడ్డు మార్గంలో బురద మయంగా మారడంతో ఈ మార్గం గుండా వెళ్లే పలు గ్రామాల ప్రజలు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో రాత్రి వేళలో సరిగా కనపడక గుంతలో పడిన సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు. మరోవైపు కాలేజీ కి వెళ్ళే దారిలో చినుకు పడితే చాలు చిత్తడే అన్నట్లుగా ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీతారామ ప్రాజెక్టు వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. ఈనాటి కైనా నాయకులు, అధికారులు స్పందించి గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. కాలేజీకి వెళ్లే మట్టి రోడ్డు కావడంతో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం వెంటనే బీటీ రోడ్డు ను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మహేంద్రను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై పరిశీలకుడుగా ఏఐసీసీ నుంచి విచ్చేసిన యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కే. మహేంద్ర న్ ను ఓబీసీ, సిఈఎల్ మండల అధ్యక్షుడు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ను ఏన్కూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. మహేంద్ర న్ సభలో చర్చించి త్వరలో అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల కాంగ్రెస్ నాయకులు మొగిలి నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



ముత్తారం:నేటి శుభోదయ-13: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి,ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించారు.ఓడేడు గ్రామంలో కంకణాల లక్ష్మీ,పూదరి స్వరూప,దాసరి ఓదమ్మ,ఎర్రవెల్లి లింగారావు లు ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను పుట్ట మధూకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



అనంతరం, అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాడి రవీందర్ రావును కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముత్తారం గ్రామంలోని ఇటీవల మృతిచెందిన పింగిలి మాణిక్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్,సీనియర్ నాయకులు చల్ల సమ్మయ్య,అమ్ము కుమార్,గుడి శ్రీనివాస్,తూండ్ల చందు,పలువురు పాల్గొన్నారు.

## భవాని కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



రాజేంద్ర నగర్,అక్టోబర్13(నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డుకు చెందిన భవాని కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు.నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు జయరాజ్ ఎస్.పి,ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ వి,జనరల్ సెక్రటరీ వెంకటేష్ వి,జాయింట్ సెక్రటరీ కిరణ్ బుడ్డే,కోశాధికారి పవన్ కుమార్ ఎ,లేడీ రిప్రజెంటేటివ్ మంగా జి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈసారి కాలనీలో ఎటువంటి పోటీ తత్వం లేకుండా,స్నేహపూర్వక,ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు.ఎన్నికల నిర్వహణను మధుసూదన్,రాజు,గౌరీ శంకర్,పుల్లయ్య, రాజశేఖర్ ల సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రతినిధులు,కాలనీ నివాసులు కలిసి నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించడం జరిగింది.నూతన కార్యవర్గం మాట్లాడుతూ..భవాని కాలనీ అభివృద్ధి,శుభ్రత,భద్రత,నివాసుల సంక్షేమం కోసం అందరూ కలసి కృషి చేయాలనికోరారు.కాలనీ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాము" అని సంకల్పం వ్యక్తం చేశారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన - చిర్రి



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): పోలవరం నియోజకవర్గం లో పలు గ్రామాల లబ్ధిదారులకు సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద లబ్ధి దారులకు ?16,10,000 రూపాయల చెక్కులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా అందజేశారు. పేద,



మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఇప్పటికే వందలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. "కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతోందని, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఎవ్వరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సీఎం సహాయనిధి పథకం అమలు అవుతోందన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఆనందం మాకు ప్రేరణగా మారుతోందని,. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోంది. పోలవరం నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేయబడుతున్నాయి," అని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### మంథని ఎస్ఐ డేగల రమేష్



మంథని రూరల్, అక్టోబర్-13 (నేటి శుభోదయ) : మంథని మండలంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా గోపాల్పూర్ మానేరు వాగు నుండి దొంగతనంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని మంథని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వేల్పుల అశోక్,అక్కపాక శశికుమార్, రాచర్ల నాగరాజు, పర్శ ఓదెలు,పొన్నాల సురేష్ , కటకం సదయ్య లపై కేసు నమోదు చేశారు. ఎవరైనా కూడా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను దొంగతనంగా అక్రమంగా రవాణా చేసినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని మంథని ఎస్సై హెచ్చరించారు.

## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి



### అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.



# "దుబాయ్ లో కోనసీమ అమ్మాయి" ఎవరో మీకు తెలుసా...?

### ఆ దేశంలో మన సంస్కృతి సంప్రదాయాలు తెలుగు వాళ్లు అభిమానించే రీల్స్

ఏలూరు, నేటి శుభోదయ ::: ఏండీ... బావున్నారాండీ.. అంటూ మన పక్కింటి అమ్మాయిలా పలకరిస్తుంది. కోనసీమ స్లాంగ్ కొట్టొచ్చినట్లు వినిపిస్తుంది. గోదారోళ్ళ సంస్కృత సంప్రదాయాలను తెలియజేస్తుంది.ఇలా చాలా మంది చేస్తారు కదా అనుకోవచ్చు. అయితే ఆ అమ్మాయి మాట్లాడేది కోనసీమలో మాత్రమే కాదండోయ్.. దుబాయిలో కూడా. ఏంటీ..ఈ మాటలు మాట్లాడటానికి దుబాయ్ వెళ్లిందా..? అంటూ ఎటకారాలాడకండి. మీకు అసలు ఇన్స్టాగ్రామ్ పరిజ్ఞానం లేదనుకుంటామండి. ఒక్కసారి ఇన్స్టాగ్రామ్ ఓపెన్ చేసి (దుబాయిలో కోనసీమ అమ్మాయి) అని వెతకండి. ఈ అమ్మాయి ఇక్కడ విశేషాలు అక్కడ వాళ్లకి, అక్కడ విషయాలు మనకు ఎంతో అద్భుతంగా తెలియజేస్తుంది. ఒక్కొక్క రిల్స్ చూస్తుంటే ఎంతో అనందాన్ని కలిగిస్తుంది.పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకుందాం. ఎవరైనా దుబాయ్ గురించి తెలుసుకోవాలంటే సెల్ ఫోన్లో దుబాయ్ అని సర్చ్ చెస్తే అక్కడువ్నవి చూడగలుగుతాము. ఎవరో ఏదో బాషలో చెప్తే మనకేమీ అర్థం కాదు. కాని మన కోనసీమ నుంచి వెళ్లిన ఈ అమ్మాయి అక్కడ వాళ్లకు మన సంస్కృతీ సాంప్రదాయాలను, యాసబాసలను, రీల్స్ ద్వారా విస్తృతపరుస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు.అలాగే ఆదేశంలోని పర్యాటక ప్రదేశాలు, అక్కడ ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు, వస్తువుల ధరలు,ఆ దేశంలో చట్టాలు వంటి వివరాలన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. అక్కడ ఈ అమ్మాయి ఎంత పాపులర్ అయిందంటే తెలుగోళ్ళు ఉండే ప్రదేశాల్లో హొటల్స్, షాపింగ్ మాల్స్ వంటి వాటికి ఈ అమ్మాయిని ఆహ్వానించి అందరికీ తెలియజేయమని చెప్పే స్థాయికి వెళ్ళింది. ప్రస్తుతం ఈ అమ్మాయికి ఇన్స్టాగ్రామ్ లో ఫాలోవర్స్ 72 వేల మంది ఉన్నారు.ఈ సంఖ్య పెద్ద గొప్పగా అనిపించకపోవచ్చు.చాలా మంది అమ్మాయిలు ప్రాశ్చాత్య పోకడలకు పోయి రిల్స్ చేస్తుంటే లక్షాధిమంది పాలోవర్స్ పొందడం కూడా మనం చూస్తుంటాం.కాని అలా కాకుండా సంప్రదాయ పద్దతిలో సమాచారాన్ని ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ ల



ద్వారా ఇస్తూ ఎందరో మన్నలను ఈ అమ్మాయి అందుకుంది. ఇవన్నీ బాగానే ఉన్నాయి అసలు అమ్మాయిది ఏ ఊరు..? ఎందుకు దుబాయ్ వెళ్ళింది...? అనేవి చెప్పాలి కదా...అంటున్నారా. ఎక్కడికే వస్తున్నా. కోనసీమ ముఖద్వారం రావులపాలెంను ఆనుకుని ఉండే కొమరాజులంక గ్రామం.ఆ గ్రామ మొత్తం కోనసీమకు అసలైన జిరాక్స్ లా ఉంటుంది. విశాలమైన రోడ్లు,తూర్పున గోదావరి పడమరన ప్రధాన కాలువ పరవళ్ళు తొక్కుతూ ఉంటాయి. ఈ అమ్మాయి పేరు గొలుగూరి రాజేశ్వరి. ఆ ఊర్లోనే ఐదు వరకు చదివి ఆ తర్వాత సైకిల్ పై రావులపాలెం ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ లో పదోతరగతి పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ కూడా రావులపాలెం శ్రీ సత్యసాయి కాలేజీలో చదివింది.ఆ తర్వాత డిగ్రీ కూడా పూర్తి చేసింది. చాలా చిన్న కుటుంబం. ఈ అమ్మాయికి కొవ్వూరి సోమసుందరరెడ్డి తో వివాహం జరిగింది.



ఈయన గత 19 సంవత్సరాలుగా దుబాయిలో ఉద్యోగం చేస్తున్నారు. ఈ అమ్మాయి కూడా భర్తతోపాటు రెండు సంవత్సరాల క్రితం వెళ్ళింది. అక్కడ సరదాగా చేసే రీల్స్ చూసి తెలుగు వాళ్లంతా అభిమానులుగా మారిపోయారు. దీంతో భర్త ప్రోత్సాహంతో యూట్యూబ్ కూడా పెట్టినట్లు ఇటీవలి ఇండియా వచ్చిన రాజేశ్వరి, సోమసుందరరెడ్డి దంపతులు తెలిపారు.యూట్యూబ్ లో కూడా 65 వేల మంది సబ్స్క్రైబర్లు ఉన్నారు. అసలు "దుబాయిలో కోనసీమ అమ్మాయి" అనే పేరే మన ప్రాంతానికి ఎంతో గర్వంగా ఉంటుంది.కోనసీమ భాషలో మన పక్కింటి అమ్మాయిలా గలగలా మాట్లాడేస్తూ చేసే వీడియోలు చూస్తుంటే చాలా ఆనందం కలుగుతుంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా మనవాళ్లు చాలామంది ఉంటారు. కాని ఇలా మన ప్రాంత పేరు ప్రఖ్యాతలు ఇనుమడింప చేసేలా విదేశాల్లో గుర్తింపు పొందడం అంటే మాములు విషయం కాదు.కార్మికులు గా అరబ్బీ దేశాలకు వెళ్లిన వాళ్ళ బాధలు, కష్టాలు వింటుంటే కన్నీళ్లు వస్తుంటాయి. ఎంతోమంది అక్కడికి ఉపాధి కోసం వెళ్లి అనాథలుగా ఉన్నామంటూ వీడియోలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించి వారిని మన ప్రాంతానికి తీసుకొస్తున్నారు. అలాంటిది మన కోనసీమ అమ్మాయి అక్కడ ఓ బ్రాండ్ అంబాసిడర్ గా మారడం ఎంతో అభినందనీయం.అలాగే "అమెరికాలో అమలాపురం అమ్మాయి" కూడా మన ప్రాంతం యాస బాసలను అద్భుతంగా వివరిస్తూ ఫేమస్ అయ్యింది. సోషల్ మీడియా ఫ్లాట్ ఫారం ద్వారా అనేక మంది గుర్తింపు పొందుతున్నారు. అయినా మన గోదారోళ్లు అంటేనే ఓ బ్రాండ్. ఎక్కడున్నా ఇట్టే తెలిసిపోతారు. "దుబాయ్ లో కోనసీమ అమ్మాయి" వంటి వారు మరింత మంది రావాలి.మన ప్రాంతం ప్రత్యేకతలు విశ్వవ్యాప్తంగా విస్తరింపచేయాలని ఆశిద్దాం.

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతుల కుమార్తె ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు ఘనంగా





పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు ముద్దుల కుమార్తె



ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు చేగొండపల్లి పార్టీ కార్యక్రమంలోఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గ్రామస్థులు, స్థానికులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు పాల్గొని ధ్రువిజాక్ష కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ధ్రువిజాక్ష ను ఆశీర్వదించారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు కార్యవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్ర, తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ శ్రీమతి ఖండవల్లి లక్ష్మి..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రాష్ట్రంలోనే టిడిపి సీనియర్ నాయకులు,జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు కార్యవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షురాలు, ఆంధ్ర తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్, టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీమతి ఖండవల్లి లక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమె కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూను శాలువతో, పుష్పమాలతో సత్కరించి శ్రీమతి లక్ష్మి తన అభిమానాన్ని చాటుకున్నారు. కొద్దిసేపు ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. అదేవిధంగా పార్టీలోనూ, సామాజికంగానూ తమ దృష్టిలో ఉన్న పలు సమస్యలను శ్రీమతి లక్ష్మి ఎమ్మెల్యే నెహ్రూ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఆమెతో పాటు మహిళా కమిషన్ నాయకులు, శ్రీమతి లక్ష్మి అనుచరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చండి..!

### మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 13(నేటి శుభోదయ): ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిది ద్దాలని నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 98 మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారందరికీ ఆయన అభినందనలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వ హయంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.









## ప్రత్తిపాడులో వ్యాపారస్తులకు నూతన జీఎస్టీ విధానంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,( నేటి శుభోదయ): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన జిఎస్టి 2.0 తో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని నిత్యవసర వస్తువులు ధరల్లో వ్యత్యాసంతో ధరలు తగ్గుదల ఉంటుందని దీంతో ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. సోమవారం



నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వర్తక షాపు యజమానులతో ఎమ్మెల్యే సత్య ప్రభ నూతన జీఎస్టీ విధానంపై చర్చించారు. ఎమ్మెల్యే గ్రామ ప్రధాన రహదారిలో ఉన్న షాపులకు నేరుగా వెళ్లి ధరల్లో హెచ్చుతగ్గులను తెలుసుకున్నారు. నూతన జిఎస్టి విధానంతో కలిగే ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించే దిశగా కరపత్రాలను ప్రజలకు అందించారు. ఇప్పటివరకు జీఎస్టీ లో నాలుగు స్లాబులు గా పన్ను చెల్లించే విధానాన్ని రెండు స్లాబులుగా మార్చడంతో వ్యాపారరంగం మెరుగవుతుందన్నారు. దీంతో అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ (బాబి) రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు, సిబిఎన్ ఆర్మీ నియోజవర్గ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, అమరావతి వెంకట్రావు, చలంకూరు భాను సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ళ అప్పారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ వెలుగుల నాని, ఎర్రబత్తుల గోవింద నాయుడు, జనసేన మండల యువ నాయకులు గోపిశెట్టి శ్రీను, అంబటి బుజ్జి, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు, వర్తక సంఘం నాయకులు అనంతపల్లి శ్రీను, కనపర్తి శ్రీను, బందయ్య, అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా యానిమేటర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుకు సీసీఐ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి



### సిపిఐ(ఎం) డిమాండ్

వైరా అక్టోబర్ 13 నేటి శుభోదయ: వ్యవసాయ మార్కెట్లతో పాటు అన్ని మండల కేంద్రాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు సీసీఐ ని వెంటనే ఏర్పాటు చేయాలని సిపి(ఐ)ఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, అకాల వర్షంతో ఒకవైపున రైతు తీవ్రంగా నష్టపోయి చేతికి వచ్చిన పత్తి పంట అమ్ముకోవడానికి సరైన ధర లేక ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందని వెంటనే ప్రభుత్వం సంబంధించిన అధికారుల స్పందించి పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని మాటలకే పరిమితమై కాలయాపన చేయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని గుర్తు చేశారు, ప్రభుత్వాలు సకాలం స్పందించకపోతే రైతులతో పాటు అన్ని రైతు సంఘాలతో కలిపి తీవ్ర ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుందని ఆయన వైరాలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

## అధిబట్ల టి సి ఎస్ దగ్గరలో చార్మినార్ టి ప్యాలస్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 13: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని అధిబట్ల మున్సిపాలిటీ లోని టిసి ఎస్ దగ్గరలో చార్మినార్ టి ప్యాలస్ ను ప్రారంభించిన ఎస్ ఐ వెంకటేష్ ,శేఖర్ మామా పల్లె గోపాల్ గౌడ్ పల్లె శ్రీనివాస్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సాంబయ్య గౌడ్, కోరే జంగయ్య, రజినీకాంత్, శ్రీకాంత్ చార్మినార్ టి ఓనర్ బిందు దాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ఆదిబట్ల లో చార్మినార్ టి టేస్ట్ చేయని వారు ఉండరు క్వాలిటీ తో రుచికరమైన స్వీట్స్ బిస్కూట్ లు స్నాక్ ఇట్లు రకరకాల ఐటమ్స్ తో ఆదిబట్ల లో ప్రారంభించబడినది.

## ఘనంగా మంచాల మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి అక్టోబర్ 13: మంచాల మండల కేంద్రములో మండల విద్యాధి కారి రాందాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల స్థాయిలో ఎన్నికైన ఉత్తమ ఉపాధ్యాయులకు మెమంటోలు శాలువాలతో సన్మానం చేసారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన ఉత్తమ ఉపాధ్యాయులకు కూడా సన్మానం చేసారు. మండల విద్యాధి కారి రాందాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని ఉపాధ్యాయులుగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చక్కని విద్యాబుద్దులు నేర్పించి చక్కని పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. ఇట్టి కార్యక్రమం లో మండల తహసీల్దార్ ప్రసాద్, మండల పరిషత్ విద్యాభివృద్ధి సూప రిండెంట్ అజీమ్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విష్ణు ప్రియా రెడ్డి, కాల్వ కుమార్,బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కిషన్ చౌహన్, పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు వెంకటేష్, జావిద్, శ్రీకాంత్, టిఎస్ యుటిఎఫ్ మండలఅధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్, ఎస్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్, తపస్ అధ్యక్షులు శివకుమార్, రవీందర్, బిటిఎఫ్ అధ్యక్షులు కంబాల పల్లి శ్రీకాంత్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశాన్ని శక్తివంతం చేయడం, దేశభక్తులను తయారు చేయడమేఆర్ఎస్ఎస్ లక్ష్యం

## గోకవరం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ సభలో ఓలేటి రవి.



గోకవరం నేటిశుభోదయ: రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అక్టోబరు రెండు నుండి శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటూ అందులో భాగంగా ఈరోజు గోకవరం లో మండల రెవెన్యూ కార్యాలయం దగ్గరలో ఉన్న ఒక ప్రైవేటు స్థలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ సభ జరిగింది ఈ సభకు ఆర్ఎస్ఎస్ కోరుకొండ ఖండ కార్యవాహ సూరి ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, ప్రముఖ విద్యావేత్త రాజా పబ్లిక్ స్కూల్ అధినేత పట్నాల సూర్యప్రకాశరావు, పాల్గొన్నారు ఈ సభకు విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ ప్రాంత శారీరక ప్రముఖ్ ఓలేటి రవి మాట్లాడుతూ గతంలో భారత ప్రజలలో అనైక్యత స్వాభిమానం లోపం కారణంగా అనేకమంది విదేశీయులు ఈ దేశాన్ని పాలించడం జరిగిందని మొగలులు అతి దుర్మార్గంగా ఈ దేశాన్ని పరిపాలన చేశారని మతం మారకపోతే ప్రాణాలు తీసే వారని ఈ దేశ ధర్మాల కోసం గురు గోవింద్ సింగ్ కుమారులు చిన్న వయసులోనే ఆత్మ బలిదానం చేశారని అటువంటి దేశభక్తి స్వాభిమానము కలిగిన పౌరులను తయారు చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం సర్పంచ్ పులపర్తి బుజ్జి, సీనియర్ నాయకులు ఏ పి ఆర్ చౌదరి,విశ్వహిందూ పరిషత్తు విభాగ సంఘటన కార్యదర్శి చిక్కం సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్తి గోవిందరెడ్డి, జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది విష్ణు,సీనియర్ నాయకులుసత్తి వెంకటరెడ్డి, , కోన వెంకట సురేష్, కాకి మణికంఠ, బత్తులవెంకన్న బాబు,ఇనకోటి బాపన్న దొర, ముప్పిడి నాగేశ్వరరావు, మామిడి వీర వెంకట సత్యనారాయణ, కుసుమంచి నాగేశ్వరరావు, ముక్క శ్రీను, అడపా దొరబాబు, బత్తుల వీరబాబు, ముమ్మిడివరపు రామకృష్ణ, బదిరెడ్డి తాతాజీ, అడపా సతీష, పచ్చిపులుసు సాయిరామకృష్ణ, సూర్యపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు తోట సాయిబాబా, ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ ప్రచారక్ ఏగిసాంబశివ, మండిగ వెంకన్న దొర, ఎండపల్లి శివప్రసాద,మణికంఠ హాస్పిటల్స్ అధినేత క్రీ సూర్య మణికంఠ, గంటా భాస్కరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు తొట్ట మల్లేశ్వరరావు, పంతం సత్తిబాబు, పల్లంశెట్టి గంగరాజు, నవనాసి విష్ణు, నవనాసి చిన్న గణపతి, మార్గాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# పసి ప్రాణం నిలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

సొంత డబ్బులతో వైద్యం

గుండె జబ్బుతో బాధపడుతున్న పేద దళిత కుటుంబంలోని చిన్నారి

సమస్య తన దృష్టికి రాగానే స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

సొంత డబ్బులతో చిన్నారికి గుండె ఆపరేషన్ చేయించిన ఎంపీ

తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన ఎంపీకి కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన కుటుంబం

చిన్నారి తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన ఎంపీ







ఏలూరు, నేటి శుభోదయ ::: మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గత నెల 27న జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా తమ 5 నెలల చిన్నారి శాన్వి రియాన్షిక ఆరోగ్య సమస్యను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు పేద దళిత కుటుంబానికి చెందిన గొర్ల ముత్యాలరావు, వినీత దంపతులు. గుండెలో రంధ్రం ఉన్న ఆ చిన్నారికి ఆపరేషన్ చేయాలని, అందుకు దాదాపు 4 లక్షలు ఖర్చు అవుతుందని, సిఎం ఆర్ ఎఫ్ నుంచి ఎంపీ ద్వారానే 1.7 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తుచేసిన బాలిక తల్లిదండ్రులు, మిగిలిన డబ్బులు లేక వైద్యం చేయించలేకపోతున్నామని కన్నీరు మున్నీరు అయ్యారు. చలించిన ఎంపీ అప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. డబ్బుల సమస్య ఉంటే తాను చూసుకుంటానని, ఆ చిన్నారికి వెంటనే వైద్యం చేయాలని కోరటం జరిగింది. కేవలం 5 నెలల వయసున్న బాలికకు ఆపరేషన్ విజయవాడలోనే సాధ్యం అవుతుందని స్థానిక ఆసుపత్రిలో చెప్పగా, చిన్నారిని విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజుల కిందట రమేష్ ఆసుపత్రిలో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేయగా సోమవారం చిన్నారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. చిన్నారి శాన్వి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడారు. చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత తాను స్వయంగా పరామర్శిస్తానని చెప్పిన ఎంపీ, మంచి చదువులు చదువుకుని బాలిక భవిష్యత్తులో డాక్టర్ గా కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని చెబుతూ, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారి శాన్వి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంపీ మేలు ఈ జన్మలో మరిచిపోలేమని, తమ బాధను ఎంపీ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే,





ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి సకాలంలో ఆపరేషన్ జరిగేట్లు చేసి, తమ బిడ్డ ప్రాణం కాపాడిన దేవుడు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కి జీవితాంతం రుణపడి ఉంటామని, సొంత డబ్బులతో వైద్యం చేయించిన ఇటువంటి ఎంపీని ఎప్పుడూ చూడలేదని, ఇటువంటి ఎంపీ ఇక్కడ ఉండటం తమ అదృష్టం, ఏలూరు ప్రజల అదృష్టం అంటూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ‘దీపావళి క్రాకర్స్ షాపుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి’

## డివిజన్ స్థాయి అధికారులు, క్రాకర్స్ అసోసియేషన్ తో సబ్ కలెక్టర్ కార్యాలయం సమన్వయ సమావేశంలో వెల్లడి.



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రాజమహేంద్రవరం ఆర్‌డిఓ కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులు, క్రాకర్స్ అసోసియేషన్ సభ్యులతో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో దీపావళి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ షాపులు ఏర్పాటు, భద్రతా ప్రమాణాలు, అగ్నిప్రమాదాల నివారణ చర్యలు, ప్రజల రక్షణకు తీసుకోవలసిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. షాపులు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో తగినంత అగ్ని మాపక పరికరాలు, నీటి డ్రములు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు. అలాగే, రాత్రి సమయాల్లో శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ అంతరాయం జరగకుండా చూడాలని ఆర్డీవో కృష్ణ నాయక్ సూచించారు. షాపు యజమానులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లైసెన్స్ షరతులను ఉల్లంఘించిన పక్షంలో వారి అనుమతులు రద్దు చేయబడతాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



# తుర్కయాంజాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

## సి ఐ టి యు.రాష్ట్ర 5 వ మహాసభలు.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 13: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని అక్టోబర్ 14, 15వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణం, మన్నెగూడలోని నీలం సంజీవరెడ్డి నగర్ లో గల చలసాని వారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5 వ మహాసభల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఇక్కడకు విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాగన్నగూడలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తుర్కయంజాల్ పట్టణంలో జరిగే మున్సిపల్ కార్మికుల మహాసభలు కార్మికుల యొక్క జీవితాలను మార్చే విధంగా వారి సమస్యల పైన చర్చించనున్నామని వారు ఎదుర్కొంటున్న సమస్యల మీద భవిష్యత్తులో ప్రభుత్వంతో పోరాటాలకు శ్రీకారం చుడతామని అన్నారు ఈ సందర్భంగా 14వ తేదీ ఉదయం 11 గంటలకు రాగన్నగూడ మున్సిపల్ వార్డు కార్యాలయం నుండి మహాసభ ప్రాంగణం వరకు వేలాది మంది కార్మికులతో మహాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలపై, ప్రభుత్వం కార్మిక వర్గంపై అనుసరించిన విధానాలను సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పటికే అనేక సార్లు మున్సిపల్ కార్మికుల డిమాండ్ల పై అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు అధికారంలోకి రాకముందు కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తమని, పనికి తగ్గ వేతనాలు ఇస్తామని చేసిన వాగ్దానాలు అమలు చేసే పరిస్థితి లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ఇప్పటికయినా మున్సిపాలిటీల్లో వివిధ విభాగాల్లో పని చేసే ఔట్ సోర్సింగ్ ,ఎన్ఎంఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం కార్మికులను పర్మనెంట్ చేయాలని, 2వ పి ఆర్ సీసీ ప్రకటించడంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని తక్షణమే ప్రకటించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, కార్మికులందరికీ వారాంతపు సెలవులతో పాటు ప్రభుత్వ సెలవులను కూడా అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రావణ్ కుమార్ సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్, డి జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు ఈ నరసింహ టి నరసింహ సిహెచ్ ఎల్లేష్ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు ఎం సత్యనారాయణ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణికి (48 ) ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 13: సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో అన్నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-15, ఇతర శాఖలు - 33, మొత్తం 48 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేకుండా రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని, పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్టేజ్ వారీగా పేమెంట్ అయ్యేలా చూడాలని, స్థానిక ఎన్నికల కోడ్ కు ముందు వచ్చిన లిస్ట్ ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని పిడి హౌసింగ్ అధికారికి సూచించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్ధ్యం పై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను ముందు ఉంచేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ప్రతి వారం సంబంధిత అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు పై, చేపట్టిన చర్యల పై కింది స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లేదా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని తెలిపారు. నెలకు ఒకసారి ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో చుక్కలను ఏ ఒక్కరినీ వదలకుండా ఇంటింటికి వెళ్ళి వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచండి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,పర్యవేక్షణ అధికారులు, నర్సింగ్ అధికారులకు పీహెచ్సీలలో,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచడంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ఏఎన్ఎం,ఆశ లు ఈ డి డి - అర్హులైన గర్భిణీ స్త్రీల జాబితాను ఉంచుకోవాలని,ప్రతి గర్భిణీ స్త్రీ కి నాలుగు పరీక్షలు చేయించాలని వాటిలో రెండింటిని స్త్రీ వైద్య నిపుణురాలు చేత చేయించాలని, ఎత్తు,బరువు,నమోదు చేసి హెచ్ బి ని పరీక్షించాలని రక్తహీనత గల గర్భిణీ స్త్రీలను ముందే గుర్తించి వారికి పోషకాహారం ఐరన్ మాత్రలు,ఐరన్ సూక్రోజ్ తీసుకొనేలా అవగాహన కలిగించాలన్నారు. ప్రైమీ కేసెస్ అన్ని సిజేరియన్ శస్త్ర చికిత్సలు కావని అత్యంత ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలు మాత్రమే శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని మిగతా గర్భిణీ స్త్రీలు అందరికీ సాధారణ ప్రసవాల కై ప్రోత్సహించాలని,యోగ చేసేలా,పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీని హెచ్ఎంఐ ఎస్ డాటా లో నమోదు చేయాలని,నర్సింగ్ ఆఫీసర్లు అందరూ సాధారణ ప్రసవాలు చేయాలని,ఆశలు,ఏఎన్ఎంలు గృహ సందర్శనలో ప్రతి గర్భిణీ స్త్రీని, ప్రసవానంతర సేవలకై తల్లులను వారికి ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని తెలియజేశారు. తక్కువగా ప్రసవాలు చేసిన పి హెచ్ సి ల వైద్యాధికారులను సిబ్బందిని ప్రసవాలు పెంచేలా అందరూ పనిచేయాలని తెలియజేశారు.ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను ప్రత్యేక దృష్టితో పర్యవేక్షించాలని వారిని ప్రసవానికి ముందే బర్త్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లాలని సూచించారు.తద్వారా మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని తెలియజేశారు.ఇంకా ప్రోగ్రాం ఆఫీసర్ ఎం సి హెచ్ డాక్టర్ శ్వేత మాట్లాడుతూ పి హెచ్ సీలకు కేటాయించిన టార్గెట్లను 100% పూర్తిచేయాలని మాతృ మరణాలను 24 నుండి 48 గంటల్లోపు,42 కాలం ఫార్మాట్లో పూర్తి చేసి డిఎంహెచ్ఓ ఆఫీస్ లో సబ్మిట్ చేయాలని తద్వారా కలెక్టర్ తో సమీక్ష నిర్వహించవచ్చు అన్నారు.అదేవిధంగా సికిల్ సెల్ అనేమియా కేసులను ఫాలోఅప్ చేయాలని సూచించారు.డాక్టర్ అశ్విని మాట్లాడుతూ మొదటగా పి హెచ్ సి కి గర్భిణీ స్త్రీ రాగానే హైరిస్కు లేదా సాధారణ గర్భిణీ స్త్రీ అని గుర్తించాలన్నారు క్షేత్రస్థాయి సేవలను విస్తృతం చేస్తూ ఐరన్ సుక్రోజ్ క్యాలిక్యులేషన్ నిర్వహించాలని,సికిల్ సెల్ అని మీయా,తల సేమియా కేసులను ప్రత్యేకంగా గుర్తించాలని ప్రతి ఆశకు ఏఎన్ సీలను అటాచ్ చేస్తూ సూపర్వైజర్స్ ఫాలో ఆఫ్ చేయాలని ప్రస్తుత నెల ఈ డి డిలే కాకుండా వచ్చేనెల ఈ డి డీలను కూడా గుర్తించాలని తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ రమేష్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,ఏవో రాజేశ్వర్ వివిధ పి హెచ్ సీల వైద్యాధికారులు,పర్యవేక్షకఅధికారులు,నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.





# పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇరు వర్గాల ఘర్షణ

## అడ్డు పోయిన హెడ్ కానిస్టేబుల్ కు రక్త గాయం




తిరుమలాయపాలెం అక్టోబర్ 13 ( నేటి శుభోదయ): ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న కొత్తజంట రక్షణ కొరకు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ కు రాగా ఇరు వర్గాల ఘర్షణలో హెడ్ కానిస్టేబుల్ కు గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గోల్ తండా గ్రామానికి చెందిన బోడ కీర్తన మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం వందనాలపాడు గ్రామ శివారు కొత్త తండా కు చెందిన ఆంగోత్ నవీన్ ప్రేమించుకుని పెండ్లి చేసుకుని సోమవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ కు రాగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అమ్మాయి బంధుమిత్రులు అబ్బాయి బంధుమిత్రులు ఇరు వర్గాలు ఘర్షణ పడుతుండగా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుగులోత్ బాలు వారిని విడదీయటానికి వెళ్ళగా ఖమ్మం రఘునాథపాలెం మండలం వి వి పాలెం గ్రామానికి చెందిన ఆంగోత్ వివేక్ గుగులోతు నవీన్ గుగులోత్ మాజీ అనువారు హెడ్ కానిస్టేబుల్ బాలును గోడకు నెట్టు వేయడంతో తలకు రక్త గాయం అయిందని హెడ్ కానిస్టేబుల్ గుగులోత్ బాలు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని జూనియర్ సివిల్ జడ్జి లంక గోపీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి గోపీనాథ్ మాట్లాడుతూ న్యాయవాదుల కంటి సంరక్షణకై కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల న్యాయవాదులకు,న్యాయవాదుల కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు, జనరల్ సెక్రటరీ సోము గౌరీశంకర్, జాయింట్ సెక్రటరీ గెద్దం కామేశ్వరరావు, ట్రెజరర్ పలివెల నాగేంద్ర రాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మంచికంటి శ్రీనివాస భారతి లు శిబిరం ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ వైద్య శిబిరంలో కాకినాడ జయంతి ఐ కేర్ కంటి ఆసుపత్రి వైద్యులు ఒంటిమామిడి శ్రీకాంత్ రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాలువ కప్పి మేమేంటరితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చెలంకూరి రామకృష్ణ, బుగత శివ, సీనియర్ న్యాయవాదులు ఆడారి సుగుణ, బొంగుళూరి మధుబాబు, రాయి శ్రీనివాసరావు, అవసరాల దేవి, మర్రి రత్నకుమారి, పోతుల జోగేష్, కలవపల్లి సుజన, మాదాల మంజూష, ఆర్ వెంకట రెడ్డి, రాయి అచ్యుత రామారావు, కందా వెంకట్రాజు, బెహరా లక్ష్మీ ప్రసన్న, ఆరుగోళ్ళ అశోక్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

## రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల అశోక టౌన్ షిప్ లోని ఎమ్మెల్యే నివాసంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూపతి రెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఉన్నారు.

## సిపిఎం పార్టీలోకి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా చేరికలు

### బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు ప్రజా పోరాటాల సారథి సిపిఎం పార్టీలో జాయిన్ అయ్యారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి అక్టోబర్ 13: యాచారం మండల పరిధిలోని ధర్మన్న గూడా గ్రామంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తిరిగి మాతృ సంస్థ ఐన సిపిఎం పార్టీలో చేరిక ఈరోజు ఇబ్రహిం పట్నం పాషా నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలం పల్లి నర్సింహా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య గార్ల సమక్షంలో బిఆర్ఎస్ మండల నాయకులు జె ఆనంద్ గ్రామ నాయకులు ఎం మధు ఎం నర్సింహా అర్గే నర్సింహా ఎం యాదయ్య నీళ్ల నర్సింహా గార్లకు జండాలు కప్పి సిపిఎం పార్టీ లోకి హవ్వనించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి యాదయ్య గారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలే ఏజండగ పని చేస్తూ ప్రజా పోరాటాల సారథి సిపిఎం పార్టీలోకి రావడం చాలా సంతోషం గతంలో సిపిఎం పార్టీలో వున్నా కుటుంబలను బిఆర్ఎస్ పార్టీ సిపిఎం పార్టీని దెబ్బ తీయడం కోసం అనేక ఆశలు చూపి పార్టీలో చేర్చుకున్నారు వారు తప్పు దిద్దుకొని ఎన్నటికైనా సిపిఎం పార్టీ ప్రజల పక్షణ ఉండి పోరాడుతుంది కష్ట జీవులకు కార్మికుల కు రైతులకు సమస్త సమస్యల పరిస్కారం కోసం ఎర్ర జండా అండగా ఉండి పోరాటం చేస్తుంది కాబట్టి సిపిఎం పార్టీనీ బలోపేతం చెయడం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య చందు మండల నాయకులు బాల్ రాజ్ మండల మాజీ వైస్ ప్రసిడెంట్ ఎం శ్రీమన్నారాయణ తావు నాయక్ జంగయ్య శాఖ కార్య దర్శి పి రమేష్ రాములు గోపాలకృష్ణ శ్రీశైలం కోటయ్య హన్మంతు నందిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీతో బిజెపి దొంగాట

### - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన



ఖమ్మం , నేటి శుభోదయ ::: దేశంలో ఎన్నికలు స్వచ్ఛంగా జరగాలని గత పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు కోట్ల ఓట్లు తేడాలు ఉన్నాయని ఆరోపణలకు బలం చేకూరుతోందని వివిధ దశల్లో జరిగిన ఎన్నికలపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి అని కాంగ్రెస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు పేర్కొన్నారు. రెండో దశ పోలింగ్ లెక్కలు నేటికీ అందుబాటులోకి రాకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఓబీసీ సెల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన ఆరోపించారు. సోమవారం ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో వడ్డెబోయిన సారథ్యంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాలు స్వీకరించారు. భారతదేశం డిజిటల్ విప్లవంలో ప్రపంచంలో ముందడుగు వేస్తుందని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా క్షణాల్లో రావాల్సిన డిజిటల్ ఎన్నికల ఫలితాలను రోజుల తరబడి పెండింగ్లో పెట్టి ప్రకటించడం పట్ల అనుమానాలకి తావిచారని అన్నారు. డిజిటల్ విప్లవం కాకముందు ప్రతి ఎన్నికల్లో పోలింగ్ పూర్తయిన రోజు గాని ఆ మరుసటి రోజు గాని ఎలక్షన్ కమిషన్ లెక్కలను వివరించేదని గుర్తు చేశారు. డిజిటల్ విప్లవం నడుస్తున్న నేటి రోజుల్లో క్షణాల్లో తేలాల్సిన లెక్కలను కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. 11 రోజులపాటు ఆలస్యంగా ప్రకటించిన పార్లమెంట్ ఎన్నికల లెక్కల్లో ఒక్కో రాష్ట్రంలో పెద్దఎత్తిన తేడాలు వచ్చాయని అన్నారు. ఇలా రకరకాల తేడాలు వచ్చాయని ఇవన్నీ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను తారుమారు చేశాయని నిపుణులు అంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తుమ్మారు రామిరెడ్డి, 25వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగేశెట్టి రాధాకృష్ణ, పోలింగ్ బూత్ సభ్యులు బొడ్డు మధు, గార్ల వెంకన్న, గట్టి కొండ గురుమూర్తి, ఎర్రగుంట ఉదయ్, పెంటి లక్ష్మయ్య, గోజే మన్దీప్, ఎస్.కె ఖాజా, ఎండి జానీ, కందికొండ శ్రీను, రాకోండే కృష్ణ, గుజ్జరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సిపిఆర్ పై వివరిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ,ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుల ద్వారానే అవుతున్నాయని,ప్రతి ఒక్కరూ సిపిఆర్ కార్డియో పల్మనరీ రీసెర్సిటేషన్ పై అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో మన తోటి వారికి కార్డియా కరెస్టు నుండి సిపిఆర్ చేసి,అంబులెన్స్ ద్వారా దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు నిలబెట్టొచ్చని ఈ



సందర్భంగా తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పోషకాహారం తీసుకుంటూ ఉప్పును తగ్గించాలని,జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని,జీవనశైలి మార్పుల ద్వారానే జీవన శైలి వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేశారు.ఈరోజు నుండి వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా మూడు డివిజన్లలో సిపిఆర్ పై అవగాహన నిర్వహించడం.డివిజన్లో వారీగా ఈరోజు నిజామాబాద్ డివిజన్లో ఐడిఓసి సమావేశం మందిరంలో,మాక్లూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో డాక్టర్ వెంకటేష్,వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని,అదేవిధంగా ఆర్మూర్ డివిజన్లో డాక్టర్ అజయ్ పవర్,మురళి ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సిబ్బందికి,ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.బోధన్ డివిజన్లో బస్తి దావకాన సిబ్బందికి,శక్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ అరవింద్,సమత ఆధ్వర్యంలో సి పి అర్ పై అవగాహన సదస్సులను నిర్వహించినట్లు తెలియజేశారు.

## ప్రజావాణికి 88 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: అక్టోబర్ 13 (నేటి శుభోదయ): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్,కిరణ్ కుమార్ లతో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో





పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 30 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా వెంసూర్ మండలం కి చెందిన ప్రవైట్ ఉద్యోగి కి టెలిగ్రామ్ ద్వారా పరిచయం అయి ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి టెలీగ్రామ్ మరియు వాట్సప్ ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను " 5" లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హెూల్డర్ అయిన రవీంద్ర లక్ష్మణ్ రావు జారస్, వయస్సు 40 సం. అతనిని గుర్తించి మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ,కేశర్సింగ్ పుర , కోకాన్వాడీ ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి హెచ్ వి ఫణిందర్ ని, అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్లు ఎస్ కే యాసీన్ , కే నరేశ్, ఎస్సైలు కృష్ణ , విజయకుమార్, కానిస్టేబుల్స్ రాజేందర్ , సంతోష్ , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం పోలీసు కమీషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఏనిమిదవ జాతీయ పోషణ మహెూత్సవాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16, -2025 ఏనిమి దవ జాతీయ పోషణ మాసం -2025సందర్భంగా సోమవారం ఐడిఓసి సమావేశ మందిరములో పోషణ మాసానికి సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ (యల్ బి)అంకిత్,అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి,మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖా జిల్లా సంక్షేమాధికారిణి యస్ కె రసూల్ బీ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో యస్ కె రసూల్ బి షెడ్యూల్ ప్రకారం ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలను వివరిస్తూ ఈ నెల 16 వ తేదీ వరకు జరిగే పోషన్ మా కార్యక్రమాలలో పాల్గొని సహకరించాలని కోరినారు.

## హీరో కృష్ణకు 'ఫాల్కే' అవార్డివ్వాలి

### ఐదు రాష్ట్రాల అభిమానుల డిమాండ్






ఖమ్మం , నేటి శుభోదయ ::: సూపర్ స్టార్ దివంగత హీరో కృష్ణకు ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రకటించాలని అభిమానులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన కృష్ణ అభిమానుల ఆత్మీయ సమావేశంలో తెలంగాణ, ఆంధ్ర,తమిళనాడు,కర్నాటక,మహారాష్ట్ర లకు చెందిన అభిమానులు భారీగా తరలి వచ్చారు. కృష్ణ,మహేష్ సేన తెలుగు రాష్ట్రాల గౌరవాధ్యక్షులు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు పిలుపు మేరకు జరిగిన సభకు సీనియర్ అభిమాని కె.సుధాస్వామి అధ్యక్షత వహించగా పలువురు అభిమానులు కృష్ణ కు ఫాల్కే అవార్డు నివ్వాలని,అందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్



చేయాలని కోరారు. పద్మాలయ స్టుడియో అధినేతగా దర్శక నిర్మాత గా పలు సంచలన చిత్రాలు రూపొందించడంతోపాటు 350 పై చిలుకు చిత్రాల్లో హీరోగా దశాబ్దాలుగా కృష్ణ వెలుగొందారని కొనియాడారు.డేరింగ్ డాషింగ్ హీరోగా ఖ్యాతి గడించిన కృష్ణ ఈ అవార్డుకు అర్హులని అన్నారు. ఈ సందర్భంగా విజయనగరం విజయనగరానికి చెందిన సీనియర్ అభిమాని యండీ హుస్సేన్ ను ఘనంగా సత్కరించారు.అదేవిధంగా 250 మందికి పైగా అభిమానులకు నూతన వస్త్రాలను నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ,మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు తోట రంగారావు,నగర అధ్యక్షులు మునగాల బాలు,జిల్లా కరస్పాండెంట్ ఎన్ వెంకన్న,తోట నాని,నంద్యాల నరసింహారావు,కెవవెంకటేశ్వరరావు,ఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ప్రశంసాపత్రం పొందిన సంధ్యారాణికి కిష్టారం గ్రామస్తుల సత్కారం




ఖమ్మం , సత్తుపల్లి , నేటి శుభోదయ ::: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ప్రశంసాపత్రం పందిన శీలం సంధ్యారాణిని కిష్టారం గ్రామ ప్రజలు సోమవారం ఘనంగా సత్కరించారు. వివరాలలోకి వెళితే కిష్టారం గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వరరావు,శివకుమారి దంపతుల కుమార్తె సంధ్యారాణి ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2016-17 లో పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణురాలైంది.ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివింది.ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ తమిళనాడు రాజధాని చెన్నైలోని సెంట్రల్ యూనివర్శిటీలో పూర్తిచేసి గోల్డ్ మెడల్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి స్వీకరించింది. ఈ సందర్భంగా కిష్టారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ సంధ్యారాణిని సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రపతి నుండి గోల్డ్ మెడల్ సాధించిన సంధ్యారాణిని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించే వరకు కృషి చేయాలని సూచించారు.సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడుతూ తన లక్ష్య సాధనకు ప్రణాళికా బద్ధంగా కృషిచేసిన విధానాన్ని వివరించారు. కిష్టారం గ్రామ ప్రజలు సంధ్యారాణిని,



తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని అప్పారావు,కొడిమెల అప్పారావు, నరుకుళ్ళ శేషగిరి, ఎన్,అప్పారావు,జి.వి.రమణ, మల్లికార్జున్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారిని ఆకస్మిక తనిఖీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ విభాగాలను జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ బి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అందులో భాగంగా డి ఐ ఓ ఆఫీసు,మలేరియా ఆఫీసు,డిప్యూటీ డిఎంహెచ్వో ఆఫీసు,పిఓడిటిటి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికలను,రికార్డ్స్ రిపోర్ట్స్ ను పరిశీలించారు.సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించాలని,వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోనే 100% పూర్తి చేయాలని,నియమ నిబంధనలను ఉల్లంఘించి విధులకు హాజరు కాని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా ఎమినేషన్ అధికారి కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మాచర్లలో విద్యుత్ వినియోగదారుల అదాలత్



మాచర్ల ఆర్సి ఇన్చార్జి అక్టోబర్ 13 :(నేటి శుభోదయ): మాచర్ల డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల అదాలత్ మంగళవారం మాచర్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య తెలిపారు. ఈ అదాలత్లో విజయవాడ సీజీఆర్ఎఫ్ ప్రతినిధిగా, జిల్లా సెషన్స్ మాజీ జడ్జి విక్టర్ ఇమ్మానియేల్ పాల్గొననున్నారు. మాచర్ల డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వినిపించి పరిష్కరించుకునే మంచి అవకాశం ఇది అని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై తమ ఫిర్యాదులు, సూచనలు సమర్పించాలని ఈఈ సింగయ్య కోరారు.

## ఎన్నికల తర్వాత మీ ఇండ్లకు కారు రావాల్నా? బుల్డోజర్ రావాల్నా? మీ చేతుల్లోనే ఉంది

### మీ ఇంటికి కారు రావాలంటే మాగంటి సునీత గెలవాలి,కాదు మా ఇండ్లు కూల్చేందుకు బుల్డోజర్లకు మేమే లైసెన్స్ ఇస్తాం అంటే కాంగ్రెస్ గెలవాలి.

### రాష్ట్ర ప్రజలంతా జూబ్లీహిల్స్ ప్రజలు మోసకారి కాంగ్రెస్ కు బుద్ధి చెప్తారని మీ వైపే చూస్తున్నారు.

### బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 13 (నేటి శుభోదయ): ప్రభుత్వ వ్యతిరేకత ఈ ఉప ఎన్నికతో తెలుస్తుంది ఈ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు సూచిక అని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా షేక్ పేట్ డివిజన్ పరిధిలోని పారామౌంట్ గేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇంటింటికి వెళ్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని దివగంత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,తెలంగాణ ఏర్పాటులో కేసీఆర్ పడిన కష్టం రాష్టం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్కరు లబ్ధి పొందారు అని





హైదరాబాద్ అభివృద్ధిలో ఐటీ అభివృద్ధిలో పెట్టుబడులలో కేసీఆర్ ముఖ్య పాత్ర పోషించారు అని కాంగ్రెస్ అబద్ధపు మోసాలతో కాలం వెల్లదిస్తుంది.హంగు ఆర్భాటాలు తప్ప అభివృద్ధి లేదు అని కేవలం మాటలు మాత్రమే ఉన్నాయి ఇక మీదట వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం అని కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు కాంగ్రెసులో మంత్రుల గొడవలు సెటిల్మెంట్లు ఇవే ఉన్నాయి పేదలకు కావలసిన కనీస వసతులు కూడా ఇవ్వని అసమర్థత ప్రభుత్వానికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు

## పాలేరు విచారణ గురువు కొమ్ము ఆంతోనీకి మాతృవియోగం

### మాణిక్యమ్మకు నివాళి అర్పించిన ఆర్సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్



ఖమ్మం , నేటి శుభోదయ ::: పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని కి మాతృ వియోగం కలిగింది. కొమ్ము ఆంతోని తల్లి మాణిక్యమ్మ పార్థివ దేహం వద్ద చెరువు మాదారంలోని వారి స్వగృహంలో ఆర్.సి.యం ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ నివాళి అర్పించారు. కొమ్ము మాణిక్యమ్మ పెద్ద కుమారుడు కొమ్ము ప్రసాద్ ట్రైబల్ గురుకుల ప్రిన్సిపాల్ గా పనిచేసి పదవీ విరమణ చేసి సాంఘిక సేవ, ధార్మిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. మాణిక్యమ్మ పార్థివ దేహం వద్ద ఫాదర్ సూర్య పల్లి ఐజక్, విజీ ఫాదర్ శౌరీ, ఓ సి డి ప్రొవెన్షనల్ ఫాదర్ అమృత రాజ్, ఫాదర్ జయరాజు, చెరువు మాదారం విచారణ గురువు ఫాదర్ ఫ్రాన్సిస్,40 మంది మత గురువులు, 40 మంది సిస్టర్స్ ప్రత్యేక అంతిమ నివాళి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొమ్ము ఆంతోనీ, గురుకుల రిటైర్డ్ ప్రిన్సిపల్ కొమ్ము ప్రసాద్, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్య ప్రభను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్...



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కుమ్మరి శాలివాహన వృత్తిదారుల ఎదుర్కొంటున్న మట్టి సమస్యను పరిష్కరించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ను సోమవారం ఏపీ కుమ్మరి శాలివాన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ కోరారు. మండలంలోని



పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయానికి వచ్చిన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజే సారు. కుండల తయారీ కార్మికులు ట్రాక్టర్ మట్టి 7000 కు కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని, మట్టిని ఉచితంగా మంజూరుకు ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని చైర్మన్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ను ఈశ్వర్ శాలువాతో కప్పి సన్మానించగా, ఎమ్మెల్యే కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణను సాల్వోలు కప్పి సన్మానించారు.

## ఒమ్మంగి లో సంగం డైరీ మిల్క్ ఉత్పత్తులా నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, ( నేటి శుభోదయ): గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారాలు అభివృద్ధి చెందడం శుభపరిణామం అని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. సోమవారం ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో టిడిపి గ్రామ యువ నాయకులు సుంకర భవాని కు



చెందిన సంగం డైరీ మిల్క్ ఉత్పత్తుల నూతన వ్యాపారాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి భగవంతుని పూజతో వ్యాపారం ప్రారంభించిన ఎమ్మెల్యే స్వీట్ బాక్సును శ్రేణులకు అందించారు. అనంతరం భవానిని అభినందిస్తూ, వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమరాది వెంకట్రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు, సొసైటీ చైర్మన్ సత్యంశెట్టి సీతాబాబు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ళ అప్పారావు, రామిశెట్టి సీతారామయ్య (మున్నసీబు) కొప్పన నాని, కొప్పన రాజబాబు, తూము కొండబాబు, పోల్నాటి భగవాన్, శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామగిరి పుష్కరిణి ప్రారంభోత్సవానికి ఆహ్వానం



గోకవరం నేటి శుభోదయ: శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘం ఏర్పాటుపై చిన్న జీయర్ హర్షం గోకవరం మండలంలోని, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ప్రసిద్ధ శ్రీరామగిరి క్షేత్ర ప్రాంగణంలో నూతనంగా నిర్మితమవుతున్న పుష్కరిణి పనులు చివరి దశకు చేరుకున్నాయి. నవంబర్ రెండవ తేదీన పుష్కరిణి ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు అయినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా పుష్కరిని ప్రారంభోత్సవానికి రామానుజ చిన్న జీయర్ స్వామిని, అహోబిల జీయర్ స్వాములను ఆహ్వానించినట్లు శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం సంఘ సభ్యులు మాట్లాడుతూ, పుష్కరిణి పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని, ప్రారంభోత్సవానికి శ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి, అహోబిల జీయర్ స్వాములను హైదరాబాదులోని ముచ్చింతల్ ఆశ్రమం వద్ద కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులను, శ్రీరామగిరి అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన సంఘం వివరాలను చిన్న జీయర్ కు వివరించినట్లు సంఘ సభ్యులు తెలిపారు.సీతారామ నామ సంకీర్తన సంఘం పటిష్టతకు చర్యలుశ్రీరామగిరి తో పాటుగా, గుమ్మళ్ళదొడ్డి గ్రామాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేపట్టుటకు ఏర్పాటుచేసిన శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం పటిష్టతకు భక్తులంతా సహకరించాలని, ఇటువంటి సంఘము ఏర్పాటు ఇతర ప్రాంతాల వారికి ఆదర్శం కానుందని చిన్న జీయర్ స్వామి అభినందించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. శ్రీరామగిరి పై 70 సంవత్సరాల పండగ శ్రీరామగిరిపై స్వామి వారు వెంచేసి 70 సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో సప్తది ఉత్సవాలకు శర వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ స్థాయిలో సప్తది ఉత్సవాలు నిర్వహణలో గ్రామస్తులు, సీతారామ నామ సంకీర్తన సంఘ సభ్యులు భాగస్వాములు కావాలని అహోబిల జీయర్ స్వామి ఆకాంక్షించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు, సీతారామనామ సంకీర్తన సంఘ సభ్యులు స్వామివారిని కలిసిన వారిలో ఉన్నారు.

## చేతి, కుల వృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని

### రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ ఈశ్వర్



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): చేతి, కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభు త్వం కట్టుబడి ఉందని, శాలివాహన సామాజికవర్గం అభ్యున్నతికి పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ పి ఈశ్వర్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం



ఆయన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో గ్రామంలో కులవృత్తిదారులు చేస్తున్న పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మట్టి కుండల తయారీపై ఆధారపడి జీవనోపాది పొందుతున్న తమకు మట్టి తవ్వుకునేందుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ విషయమై అధికారు లతో మాట్లాడి అనువైన స్థలం కేటాయించేం దుకు చర్యలు తీసుకుంటానని ఈశ్వర్ హామీఇచ్చారు. అలాగే శంఖవరం మండలంలో కూడా కుమ్మరి శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర పర్యటించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణ, శాలివాహన సంఘ నాయకులు స్వయంవరపు వెంకటరమణ, అనకాపల్లి నాగేశ్వరరావు, ఉబ్బిశెట్టి నారాయణరావు, బి అప్పారావు, తెల్ల పూడి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 28 లోపు పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

### సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు సింగ్

మంథని/పెద్దపల్లి, అక్టోబర్ -13 (నేటి శుభోదయ) : అక్టోబర్ 28 లోపు పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వికరిస్తున్నామని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నడుస్తున్న 28 అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల నందు తెలంగాణ పారామెడికల్ డిప్లమా కోర్సులలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం తెలంగాణ పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసిందని అన్నారు.డి.ఎం.ఎల్.టి నందు 30 సీట్లు, డయాలసిస్ నందు 30 సీట్లు కోర్సులలో చేరడానికి ఇంటర్ నందు బైపిసి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, బైపిసి విద్యార్థుల సరిపడా లేని సందర్భంలో ఇంటర్ ఎంపీసీ విద్యార్థులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అక్టోబర్ 28 సాయంత్రం 4 గంటల లోపు సింగరేణి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ప్రభుత్వ వైద్య కళాశాల) రామగుండం నందు దరఖాస్తు స్వీకరిస్తామని అదనపు సమాచారం కొరకు పారామెడికల్ బోర్డు వెబ్ సైట్ https://tgpmb.telangana.gov.in/సందర్శించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా బదిరెడ్డి అచ్చన్న దొర



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. సోమవారం జగ్గంపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట శాసనసభ్యులు, జ్యోతుల నెహ్రూను, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు . ఈ సందర్భంగా అచ్చన్న దొర మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణం చేస్తామని వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రతి శనివారం దేవస్థానం కొచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నామని కార్తీకమాసం నెల రోజులు ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైలా శ్రీను, తంటికొండ దేవస్థానం బోర్డు సభ్యులు బొట్టారామకృష్ణ,చప్పిడి పెంటరాజు, చింతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## విచారణ అడుగు అడుగున జాప్యమే కమీషనర్, మోప్మా అధికారులు విచారణ తెలిసినా....!

### మంత్రి ఆదేశాలు సైతం బే ఖాతర్

# " మళ్ళీ సీత కన్నేనా" ....?





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల నడి బొడ్డులో ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న విచారణ సజావుగానే సాగేనా అనే అనుమానం వ్యక్తం అవుతోంది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో సుమారు 210 పైగా దుకాణాలు ఉన్నాయి. ఆయా దుకాణాలు కేవలం ఆ అయిదుగురు చేతుల్లోనే వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వారంతా అర్హులే, కాదు అనే అనుమానం కలగమానదు. వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఓ వర్గం కేవలం తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలనే విధంగా ఉంటూ పలు సందర్భాల్లో వినియోగదారులపై దాడులు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని చెప్పక తప్పదు. ఇప్పటికే సుమారు 18 కేసులు ఖమ్మం టూ టౌన్ లో నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇంతా జరుగుతున్నా ఇక్కడ బినామీ పేర్లతో దుకాణాలు ఉన్న వారిని మార్చి అర్హులైన వారికి దుకాణాలు డ్రా పద్ధతిలో ఇవ్వాలనే ఉద్దేశంతో విచారణ జరుపుతున్నట్లు సమాచారం. అయితే ఇక్కడే పప్పులో కాలేసినట్టే అని తెలుస్తోంది. ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ విచారణ అధికారులుగా మోప్మా అధికారులకు అప్పగించారు. ఇక్కడ వారు సరైన రీతిలో విచారణ జరుపుతున్నట్లు లేదు అని అనేక మంది రైతులు, డ్వాక్రా సంఘాల బాధ్యులు ఆరోపిస్తున్నారు. విచారణ పేరుతో తీవ్రంగా జాప్యం జరుగుతోంది. విచారణ పేరుతో అడుగు అడుగున నత్తనడకన విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. కమీషనర్, మోప్మా అధికారులు తెలిసే విచారణ జరుపుతున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలను సైతం బే ఖాతర్ చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ విచారణ పేరుతో ఓ అధికార పార్టీ కి చెందిన నేత రాజకీయంగా కన్నేసినట్లు తెలుస్తోంది. ఆ నేత తనకు మంత్రి, వారి బాబు అండ దండ ఉంది అని చెప్పుకోవడం కోస మెరుపు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఉన్న దుకాణాలకు సంబంధించి సమగ్ర వివరాలు సమర్పించి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. దుకాణాలను ఒక్కటి చొప్పున రూ పది వేల రూపాయల చొప్పున అద్దె వసూలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఖమ్మం నగరంలో గల రైతు మార్కెట్లో, రైతు బజార్ లో ఒక్కో దుకాణం కు ప్రస్తుతం రూ అయిదు వేల నుంచి రూ 7500 ల వరకు వసూలు చేస్తున్నారు. ఖమ్మం నగరంలో ఉన్న పాత బస్టాండ్ కు అతి దగ్గరలో ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఉన్న దుకాణాలకు సంబంధించి ఒక దుకాణం కు రూ పది వేల రూపాయల అద్దె నామ మాత్రంగా ఉంటుంది అని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఉన్న ఆ అయిదుగురు వ్యాపారులు సుమారు ఒక్కరూ 10 నుంచి 15 దుకాణాలను బినామీ పేర్లతో దుకాణాలను తమ అధీనంలోకి తెచ్చుకున్న వీరంతా వారి గుమాస్తాలకు నెలకు సుమారు రూ 15 వేల రూపాయల మేరకు జీతాలు ఇస్తూ దుకాణాలను నిర్వహిస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని అనేక మంది రైతులకు, డ్వాక్రా సంఘాలకు, వికలాంగులతో పాటు అనేక మంది వీధి వ్యాపారులకు సమ న్యాయం చేయాలనే ఆలోచనను పలువురు పక్క దోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న తీరు రాజకీయంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కుటుంబరావు సర్వే నెంబర్ 26లో 10 గుంటలు, సర్వే నెంబర్ 28లో 12 గుంటల భూమి వారసత్వంగా తమకు వస్తున్నదని, తన పేరు రికార్డులలో చేర్చి పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ చింతకానికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 48వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ప్రాంతవాసులు, తమ ప్రాంతం నందు సివిల్ కాంట్రాక్ట్ కంపెనీ వారు హెవీ వెహికిల్స్ అధిక లోడుతో రాకపోకల సాగించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసస్తులు ఇబ్బందులకు గురవుతున్నా రని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం రోటరీ నగర్ కు చెందిన కే. భవాని తన కూతురు వివాహానికి సంబంధించి కళ్యాణలక్ష్మీ కోసం దరఖాస్తు చేసుకున్నామని, ఆ దరఖాస్తు పరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైరా మండలం జంపాలనగర్ మేకలకుంట గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టేకులపల్లి గ్రామానికి చెందిన ఆర్. సాకేతచారి తాను 90 శాతం వైకల్యంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



## తనయుడు జన్మదినం...

### వృద్ధులకు దుప్పట్లు, మిత్రుని కుమార్తెకు ఆర్థిక సాయం చేసిన గాది కొండబాబు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు/శంఖవరం, (నేటి శుభోదయ): ప్రతి వ్యక్తిలో మానవత్వం ఎదుటవారికి సహాయం చెయ్యాల నే సంకల్పం ఉంటే దానిని మించిన సేవ లేదని మాటల ప్రేరణతో శంఖవరం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి గాది కొండబాబు తన తనయుడు సాయి వెంకటశ్రీ అభినవ్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం శంకవరం గ్రామంలో 80 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం తన తోటి సహ విద్యార్థి కీర్తిశేషులు మైనం రామకృష్ణ కుమార్తె విద్యాభ్యాసం నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. గాది కొండబాబు వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. కొండబాబు అందించిన సాయం శంఖవరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బోండా జగదీష్, సీనియర్ పాత్రికేయుడు రేలంగి దొరబాబు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్,దొరబాబు మాట్లాడుతూ గాది కొండబాబు ప్రతి సంవత్సరం తన తనయుడు జన్మదినం పురస్కరించుకుని చదువుకు ఆర్థిక సాయం, పేదలకు దుప్పట్లు అందించడం అభినందనీయమని, కొండబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సాయం చేసే మనసు అలవర్చుకోవాలన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవిఎం గోడౌన్ సీల్ ను ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లు ఉన్న గది సీల్ కలెక్టర్ పరిశీలించారు. ఫైర్ అలారం సరిచూసుకోవాలని, అగ్నిమాపక యంత్రాలుకండీషన్ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.



## అక్టోబర్ 15న సదరం డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకానికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### అక్టోబర్ 14 సాయంత్రం 5.00 గంటలలోగా అభ్యర్థులు దరఖాస్తులు చేయాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సదరం కార్యక్రమంలో రెండు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ద్వారా అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం అక్టోబర్ 15న బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఖమ్మంలో రాత పరీక్ష-కమ్-ఇంటర్వ్యూ నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్నెట్ వాడకంపై ప్రావీణ్యత, డేటా ఎంట్రీ పనిలో అనుభవం కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 14 సాయంత్రం 5.00 గంటల లోగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో తమ దరఖాస్తులు సమర్పించాలని, అక్టోబర్ 15న మధ్యాహ్నం 2.00 గంటల లోపు ప్రత్యక్షంగా హాజరు కావాలని, ఎంపికకు రాత పరీక్షకు 60 శాతం, ఇంటర్వ్యూకు 40 శాతం వెయిటేజ్ ఇచ్చి తుది అభ్యర్థులు ఎంపిక చేయబడతారని అన్నారు. ఈ నియామకాలకు సంబంధించి పూర్తి సమాచారం కోసం సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో వానాకాలం సాగు జరిగిన ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ధాన్యం , పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతిపాదిత ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఆ కొనుగోలు కేంద్రంలో మౌళిక వసతులు ఉన్నాయా, అప్రోచ్ రోడ్డు ఉందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని అన్నారు. గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాల వద్ద కోతలు ప్రారంభమైన తర్వాత అందుబాటులో పెట్టాలని అన్నారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలని, గతంలో ఇబ్బందులు ఎదురైన సంఘాలను తొలగించాలని అన్నారు. పత్తి కొనుగోలు కూడా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా లో ఎక్కడా రైతుల ధర్నా అనే వార్త రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డి.ఎం. సివిల్ సప్లైస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రతి ఒక్కరూ రోజుకు 2 సార్లు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలి

ఇందిరా మహిళా డెయిరీ పని తీరుపై సమగ్ర రిపోర్టు

పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

ఇందిరా మహిళా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కలెక్టరేట్లో పని చేసే వివిధ శాఖల



ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ విధులను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో ఇందిరా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సాయంత్రం హాజరు వేయకుండా వెళ్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు. 90 శాతం తగ్గకుండా ప్రతి డిపార్ట్మెంట్ అటెండెన్స్ నమోదు కావాలని అన్నారు. విధులకు సకాలంలో ప్రభుత్వ



అధికారులు, సిబ్బంది హాజరు కావాలని అన్నారు. ఫీల్డ్ విజిట్ వివరాలు ప్రతి కార్యాలయంలో కదలికల రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ సంబంధించి సమగ్ర రిపోర్టు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో చాలా తక్కువగా యావరేజ్ పాల ఉత్పత్తి జరుగుతుందని, దీనికి గల కారణాలను క్షేత్ర స్థాయిలో రివ్యూ చేయాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సూచించారు. మధిర ఔటర్ రింగ్ రోడ్డు, హై లెవల్ బ్రిడ్జి, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం వస్తే ప్రజాసేవకు అంకితం

### ప్రొఫెసర్ డాక్టర్ నూనావత్ మంగీలాల్ జాదవ్



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం కార్పొరేషన్ ఒకటో డివిజన్ రైల్వే కాలనీలో నివాసం ఉంటున్న ప్రొఫెసర్ డాక్టర్ నూనావత్ మంగీలాల్ యాదవ్ మంగళవారం తన మనసులోని భావాన్ని ఆంధ్రప్రభ తో పంచుకున్నారు.ప్రొఫెసర్ గా ఎందరో విద్యార్థులు జీవితాలలో వెలుగులు నింపి ఉన్నతమైన శిఖరాలను చేరుకునే విధంగా తమ వంతు ప్రయత్నం గతంలో చేశానని,అదే మాధురి విద్యావంతుడునైన నన్ను రానున్న కాలంలో ప్రజలు కోరుకుంటే అవకాశం కల్పిస్తే ప్రజాసేవకు అంకితం అవుతానని మంగీలాల్ వెల్లడించారు.ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పీహెచ్డీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ జర్నలిజం 13 సంవత్సరాల పాటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్గా విద్యార్థులకు బోధించిన అనుభవం తనకు ఉందని వారు తెలియజేశారు.గత ఐదు సంవత్సరాలుగా పాండురంగాపురం రైల్వే కాలనీ జై నగర్ కాలనీ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా కాలనీ ప్రజాసేవలో నిత్యం ఉంటూ అనేకమంది ఉద్యోగులకు ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ తమదైన పాత్ర పోషించి అన్ని వర్గాల మనలను అందుకుంటున్నానని చెప్పారు.నా బోధనతో చాలామంది విద్యార్థులు కేంద్ర స్థాయిలో ఇంజనీర్లుగా సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా విదేశాల్లో ఉద్యోగులుగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మంచి స్థాయిలో టీఎస్ జెన్కో ట్రాన్స్కో లలో ఏఈడీలుగా మరియు ప్రభుత్వ శాఖ వివిధ రకాల ఉద్యోగాలలో ఎందరో స్థిరపడే విధంగా తమ వంతు పాత్ర ప్రొఫెసర్గా పోషించానని అది తమ జీవితానికి ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని మంగీలాల్ వ్యాఖ్యానించారు.ఖమ్మం పట్టణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ కార్పొరేటర్ గా ప్రజలు అవకాశం కల్పిస్తే రానున్న కాలంలో అధికార కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచే విధంగా ప్రజలందరూ సహకారంతో ముందుకు సాగుతానని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.కైకొండాయిగూడెం విద్యానగర్ రైల్వే కాలనీ వినాయక నగర్ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా గణేష్ టౌన్షిప్ ఏరియా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటంతో పాటు కాలనీలోని రోడ్లు డ్రైనేజీలు మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్య పాత్ర పోషించి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో డివిజన్ అభివృద్ధికి రానున్న కాలంలో మరింత పాత్ర పోషిస్తానని వారు తెలియజేశారు.

# యంగ్ ఇండియా గురుకులాలలను వేగవంతంగా నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, విద్యుత్ వంటి మౌళిక వసతుల కల్పన**

**జూనియర్ కళాశాల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి**

**యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయ భవనాల



నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురితమైతే వెంటనే రిజెండర్ జారీ చేయాలని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి బిల్లులు 24 గంటల లోపు క్లియర్ చేయడం జరుగుతుందని, పనులు ఎక్కడా ఆలస్యం కావడానికి వీలు లేదని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల వ్యయంతో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 3500 పైగా పిల్లలకు వసతి కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మిస్తుందని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా గురుకులాలలో నిర్మిస్తున్న ప్రాంతాలలో విద్యుత్ లోడ్ ను తట్టుకునే దిశగా సబ్ స్టేషన్ నిర్మాణ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి అవసరమైన విద్యుత్ సరఫరా పనులు తాత్కాలికంగా అందించాలని అన్నారు. రాబోయే 30 సంవత్సరాల వరకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా యంగ్ ఇండియా విద్యా సంస్థల వద్ద ఇన్ ఫ్రా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంప్, ట్యాంకు నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఇన్ డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూములను యుద్ద ప్రాతిపదికన గుర్తించి సంబంధించి శాఖలకు వెంటనే కేటాయించేలా ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 3 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ఆ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జూనియర్ కళాశాల మరమ్మత్తుకు 2 కోట్ల 90 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని సక్రమంగా వినియోగిస్తూ అవసరమైన పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ విద్యకు సంబంధించి కళాశాలలో ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి అధికారి వారానికి రెండు గురుకుల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను



పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ. శ్రీనివాసా చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఢిల్లీలో సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: న్యూ ఢిల్లీలో సోమవారం సాయంత్రం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీతోరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమైయ్యారు. ఈ నెల 16 వ తేది గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నంద్యాల జిల్లా పర్యటన ఖరారు అయింది. దీంతో



ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనీ కలుసుకునే ముందు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ ఎంపీలు డాక్టర్ బైరెడ్డి శబరి, లావు శ్రీకృష్ణ దేవరాయలు తదితరతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత ప్రధాన మంత్రితో సమావేశమై మరో





మారు నంద్యాల జిల్లా పర్యటనకు, శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, నంద్యాల జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఆహ్వానించి, ఇక్కడి ప్రజల ఆకాంక్షను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సీఎం చంద్రబాబు వివరించారని టీడీపీ వర్గాలు తెలిపాయి. రాయలసీమ సమస్యలు, నంద్యాల జిల్లా ప్రధాన సమస్యలు, శ్రీశైల దేవస్థానం భవిష్యత్ అభివృద్ధికి భారత ప్రధాన మంత్రి ద్వారా చేకూరే నిధులు, హామీలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించి, ప్రధానమంత్రికి విన్నపాలు అందజేశారు.



# ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి

## పిజిఆర్ఎస్ కు 188 దరఖాస్తులు

నంద్యాల, మహి న్యూస్, అక్టోబర్ 13: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్జీలు క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా



సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1. నంద్యాల జిల్లా, డోన్ మండలం, డోన్ గ్రామానికి చెందిన రమీజా నాకు ముగ్గురు పిల్లలు.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనుచున్నారు. తల్లికి వందనం పథకం కింద నా అకౌంట్ కు డబ్బులు జమ కాలేదు దయచేసి నాకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. 2. నంద్యాల మండలం, కందికాయపల్లి గ్రామానికి చెందిన పి .వెంకటసుబ్బయ్య తనకు ముగ్గురు కుమారులు ఉన్నారు ముగ్గురికి వివాహం అయింది. వీరిని రేషన్ కార్డు నుంచి డివైడ్ చేసి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయదరని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు. 3. నంద్యాల మండలం, అంబులదిన్నె గ్రామానికి చెందిన ఎల్ బాల పోలయ్య, హౌసింగ్ పథకం కింద ఇల్లు మంజూరు అయిందని ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లులు మంజూరు కాలేదని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. 4)రుద్రవరం మండలం, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన కె .నారాయణరెడ్డి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని డి ఆర్ ఓ కు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 188 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# ఈ ఖరఫ్ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం

శ్రీకాకుళం, మహి న్యూస్, అక్టోబరు,13: 2025-26 ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ - 2025-26 ధాన్యం కొనుగోలు పై ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమావేశానికి సంబంధించి జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లతో కలిసి ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కష్ట కాలంలో రైతులకు అండగా ఉండి, రైతులకు భరోసా కల్పించాలన్నారు. టార్పాలిన్స్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా యంత్రాంగం కలెక్టర్, జెసిలతో మాట్లాడాలని, రాష్ట్ర కార్యాలయం సమస్యలుపై వెసులుబాటు కల్పిస్తుందన్నారు. జెసిలు దృష్టి సారించి హాట్ స్పాట్ లు గుర్తించాలని ఆదేశించారు. సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ఎప్పటికప్పుడు టెలీకాన్ఫరెన్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. గోనె సంచులు, రవాణాల పై దృష్టి సారించి జిపియస్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలును ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆదేశించారు. భారత దేశంలో లేని విధంగా రైతు వాట్సాప్ ద్వారా



ధాన్యం విక్రయాలు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నష్టం కలుగ కుండా చూడాలని, తూకంలో ఏలాంటి తప్పులు జరుగరాదని స్పష్టం చేశారు. మిల్లర్లు తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతోందన్నారు. రైతు సేవా కేంద్రాలు వద్ద తేమ చూసే మిషన్ లను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు.. గతంలో రైతులకు టార్పాలిన్స్ 50 శాతం పై సరఫరా చేయాలని పేర్కొన్నారు. ఈ సారి శత శాతం సబ్సిడీ తో టార్పాలిన్లు... అకాల వర్షాలు వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు నష్టం జరుగరాదని తెలిపారు. రైతులకు భరోసా కల్పించి మద్దతు ధరలు కల్పించాలన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గోనె సంచులపై జెసీలు దృష్టి సారించాలని ఆదేశించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలు రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రైతు సేవా కేంద్రాల్లో తప్పు చేస్తే వేరే ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం తరలించేందుకు ఒక్కో జిల్లాకు 5 వేల వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రాలు వారీగా టార్ఫలీన్లు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. గోనె సంచులు అవసరాన్ని అంచనా వేసుకొని గోనెసంచులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోనె సంచులు, రవాణాలపై దృష్టి సారించాలన్నారు. మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ గత యేడాది చేసిన ధాన్యం సేకరణలో ఉన్న సమస్యలు పునరావృత్తం కారాదన్నారు. జిపియస్ వాహనాలు ద్వారా మాత్రమే తరలించాలన్నారు. రవాణా, గోనె సంచులు, సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. సమస్యలు పునరావృత్తం రాకుండా చూడాలని చెప్పారు. గోనె సంచులు పై దృష్టి సారించాలని చెప్పారు. వాహనాల సమస్య లేకుండా చూడాలని జెసిలు ఆదేశించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధాన్యం సేకరణ పై వివరించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గత యేడాది జిల్లాలో అకాల తుఫానులు సంభవించినట్లు చెప్పారు. ఆ సమయంలో కొంత మేర రైతులు పంట నష్టపోయినట్లు చెప్పారు. టార్పాలిన్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు గత సీజన్ లో ఉన్న అనుభవాలు, ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు చేసిన ఏర్పాట్లు, ధాన్యం సేకరణ పై సిబ్బందికి శిక్షణ, అకాలంగా వచ్చే వర్షాల ఏర్పాట్లు పై మంత్రికి వివరించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్, తదితర సిబ్బందికి జీతభత్యాలు కోసం మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ సంచాలకులు ఆర్. గోవిందరావు, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పూజిత, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, విశాఖపట్నం కె. మయూర్ అశోక్, విజయనగరం ఎస్. సేధు మాధవన్, పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, రవాణా, కోపరేటివ్, లీగల్ మెట్రాలజి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620